ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 61 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | శుక్రవారం 7 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 61 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | FRI 7 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన.. వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ట రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం



తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పాలసీ లోపాల వల్లే ఘోరాలు**

కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

**కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్పైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

**పటిష్ఠమైన వ్యవస్థ అవసరం**

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే

వివరాలు 2లో..

## విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం



పాచిపెంట: పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ప్రమాదం చోటు చేసుకుంది . విశాఖ నుంచి జయపుర వెళు_న్న ఒడిశా ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. ఉదయం 7.45 గంటలకు ఆంధ్రా-ఒడిశా ఘాట్ రోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో ఐదుగురు ప్రయాణికులు న్నారు. ఇంజిన్‌లో

వివరాలు 2లో..

## రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది



- మీరు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ నెరవేర్చలేదని మహిళ నిలదీసిందని గుర్తు చేసుకున్న ప్రియాంక
- దేశ ప్రధానితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడిందని వ్యాఖ్య
- ఈరోజు అలాంటి పరిస్థితి లేదని, ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందన్న ప్రియాంక గాంధీ

వివరాలు 2లో..





## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హెూంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో'

వివరాలు 2లో..

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు.. విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు
- ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు
- అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం
- నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం
- షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన

వివరాలు 2లో..

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



వివరాలు 2లో..

## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్.. డిప్యూటీ సీఎంకు చేదు అనుభవం



- బీహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి
- సాయంత్రం 5 గంటల వరకు 60.13 శాతం ఓటింగ్ నమోదు
- తొలి దశలో 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి
- లఖిసరాయ్ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత
- ఈ నెల11న రెండో దశ పోలింగ్.. 14న ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో రూ. 11.14 కోట్ల ఆస్తుల అటాచ్
- రైనాకు చెందిన రూ. 6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్స్ జప్తు
- ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి సీజ్
- 1XBet యాప్‌ను ప్రమోట్ చేసినందుకు ఈడీ చర్యలు
- మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు



భారత మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) భారీ షాక్ ఇచ్చింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వారిద్దరికీ చెందిన రూ. 11.14 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టవిరుద్ధమైన ఆఫ్‌షోర్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1%ఇదీవ%, దాని అనుబంధ బ్రాండ్లపై కొనసాగుతున్న విచారణలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అటాచ్ చేసిన ఆస్తులలో సురేశ్ రైనా

వివరాలు 2లో..

## గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది



- మోదీ యువతకు ఉద్యోగాల బదులు డేటా మత్తు ఇస్తున్నారన్న రాహుల్ గాంధీ
- సోషల్ మీడియాను '21వ శతాబ్దపు మత్తు'గా అభివర్ణన
- భారత యువత ఉద్యోగాలను చైనాకు తరలించారని ఆరోపణ
- నితీశ్ కుమార్ రిమోట్ కంట్రోల్ ప్రధాని చేతిలో ఉందన్న రాహుల్
- ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని యువతకు పిలుపు

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, వారికి చౌకగా డేటా అందించి సోషల్ మీడియాకు బానిసలను చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీన్ని '21వ శతాబ్దపు

వివరాలు 2లో..

## బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌పై ఇమ్రాన్ ఖాన్ తీవ్ర విమర్శలు
- మునీర్‌ను అత్యంత క్రూరమైన నియంత, మానసిక రోగిగా అభివర్ణన
- అధికార దాహంతో మునీర్ ఎంతకైనా తెగిస్తారని ఆరోపణ
- షెహబాజ్ షరీఫ్ కీలుబొమ్మ ప్రభుత్వంతో చర్చలు జరపబోమని వెల్లడి
- తన భార్యను ఏకాంత నిర్బంధంలో ఉంచి వేధిస్తున్నారని ఆవేదన



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ పాక్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా అస్థిరమైన వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ 'ఎక్స్' వేదికగా ఈ ఆరోపణలు చేశారు. మునీర్ పాలనలో అణచివేత

వివరాలు 2లో..

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
- మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
- కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం



ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రేవంత్ కి ఏమైంది.... లాజిక్ మిస్ ?

తెలంగాణా ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ గా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డికి ఏమైంది అని ఒక చర్చ సాగుతోంది. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఆయన చేస్తున్న ప్రసంగాలు కానీ ప్రత్యర్థుల మీద ఆయన చేస్తున్న విమర్శలు కానీ ఆవేశాన్ని ఎందుకో బయటపెడుతున్నాయి. విమర్శలు చేసినా లేక తన వాదనను బలంగా వినిపించాలన్నా తర్కం అన్నది ఒకటి ఉంటుంది. రేవంత్ రెడ్డి అయితే తర్కానికి దూరంగా ఎపుడూ స్టేట్మెంట్స్ ఇచ్చిన దాఖలాలు లేవు, అలాగే ఆవేశంతో ఆయన ప్రసంగాలు చేస్తారు కానీ పరిమితులు కూడా ఉంటాయి. కానీ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మాత్రం ఎందుకో రేవంత్ రెడ్డి విషయం మీద ఒక చర్చకు తావిస్తోంది. ఎందుకు ఏమిటి అన్న మాటలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి.

**కాంగ్రెస్ అంటేనే ముస్లిం :**

ఇదేమి స్టేట్మెంట్ అన్నది అంతా అంటున్న మాట. ఆయన ఒక సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే ముస్లిం అన్నారు, అంతటితో ఆగకుండా ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని కూడా అన్నారు. రైమింగ్ బాగున్నా టైమింగ్ లాజిక్ ఈ స్టేట్మెంట్ కి ఎంత మేరకు ఉంది అన్నదే ఇపుడు అంతా ఆలోచిస్తున్నది. నిజానికి ఇది అర్థం లేని ప్రకటన అలాగే అర్థం లేని వాదనగానే అంతా చూస్తున్నారు. ఈ రకంగా ప్రకటనలు ఇవ్వడం వల్లనే బీజేపీకి భారీగా పొలిటికల్ స్కోప్ ఇచ్చేందుకు అవకాశం ఉంటోంది అని కూడా అంటున్నారు.

**సెక్యూలర్ కి అర్థం :**

ఇదే సభలో రేవంత్ మరో మాట అన్నారు. తాను మొదటి నుంచి సెక్యులర్ అని. మరి సెక్యులర్ అంటే అన్ని మతాలను ఒక్కలా సమానంగా చూడడం కదా అని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ అంటే ముస్లిం అని ఒక మతం గురించి అంత బాహాటంగా చెబుతూ మాట్లాడితే సెక్యులర్ కి అర్థం ఏమి ఉంటుంది అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇలాంటివి అంతా అంటూ ఉంటారు, వింటూ ఉంటారు, కానీ అవి హద్దులు దాటితేనే రాజకీయంగానే కాదు శతాధిక చరిత్ర కలిగిన పార్టీకి కూడా ఇబ్బందులు వస్తాయని గుర్తు చేస్తున్నాయి. కాంగ్రెస్ అంటే కుల మత వర్గ వర్ణ భేదం లేకుండా అందరినీ అక్కున చేర్చుకునే రాజకీయ పార్టీ అని సీఎం హోదాలో చెబితే ఎంత బాగుండది అని అంటున్నారు.

**బీజేపీకే ప్లస్ :**

ఎలా అంటే ఇప్పటికే దేశంలో చూసుకుంటే బీజేపీ మెజారిటీ వర్గం అంటూ హిందూ ఓట్లను కన్సాలిడేట్ చేస్తూ వస్తోంది. అది దేశంలో అనేక ఎన్నికల్లో బయటపడుతోంది. గతానికి భిన్నమైన వాతావరణం ఇది. ఇపుడు తెలంగాణాలో ఎదగాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో వారి ఆలోచనలు వారి వ్యూహాలు ఎపుడూ పదునుగా ఉంటాయి. అటువంటి నేపథ్యంలో వారికి అవకాశాలు ఇచ్చేలా ఈ విధంగా ప్రకటనలు ఇస్తే సహజంగానే మరో వర్గాన్ని బీజేపీ బాగా దగ్గరకు తీస్తుంది. వారి మదిలో కూడా కొత్త ఆలోచనలు పుట్టేలా ఈ ప్రకటనలు ఉంటాయి అని అంటున్నారు.

**బూమరాంగ్ అవుతాయి :**

ఎన్నికల్లో ఎన్నో చెబుతూ ఉంటారు, ఓట్లను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నాయకులు కానీ పార్టీలు కానీ ప్రకటనలు ఇవ్వడం కానీ విమర్శలు చేయడం కానీ జరుగుతూ ఉంటుంది. అయితే కీలకమైన స్థానాల్లో ఉన్న వారు ఇచ్చే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. వారు ఏ మాత్రం తడబడినా కూడా ఏకంగా ఆయా పార్టీలకే ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. అందుకే ఇపుడు రేవంత్ రెడ్డి స్టేట్మెంట్ మీద భిన్నంగా స్పందన వస్తోంది. నిజానికి ఫలానా వర్గానికి తాము ఎంతో చేశామని చెప్పడంలో తప్పు లేదు, కానీ వారే పార్టీ వారితోనే మేము అన్నట్లుగా ఇచ్చే ప్రకటనల వల్ల లాభం లేకపోగా బూమరాంగ్ అవుతుందని అంటున్నారు. రాజకీయంగా వ్యూహాలతో పాటు ఎక్కడ ఎపుడు ఎలా మాట్లాడాలో తెలిసిన రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల వేళ మాత్రం ఎందుకో తడబడుతున్నారని పొరబడుతున్నారని వ్యాఖ్యానాలు అయితే వినిపిస్తున్నాయి. సరే ఇంతలా ఒక వర్గాన్ని సొంతం చేసుకుని ఆయన ఇచ్చిన ఆ స్టేట్మెంట్ వల్ల ఫలితం సానుకూలం అయితే ఫరవాలేదు, కానీ ఏ మాత్రం రివర్స్ అయితే మాత్రం అపుడు దాని ప్రభావం ఏమిటి దాని మూల్యం ఎంత అన్నది తెలుస్తుంది అని అంటున్నారు.

# పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు.. విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

- మొదటి పేజీ తరువాయి

హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్-జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3-4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈ-మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటాయోనన్న ఆసక్తి నెలకొంది.

# రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక మహిళ స్వేచ్ఛగా ఆయనను ప్రశ్నించింది

తన తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండేవారని, ఆయనను నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తనకు పది, పన్నెండేళ్ల వయస్సు ఉన్నప్పుడు అమేథిలో ఒక మహిళ తన తండ్రిని నిలదీసిందని గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి అయ్యాక తమకు కుళాయి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని, మీరు ఇంకా దానిని అమలు చేయలేదని, కాబట్టి మీకు ఓటు వేయబోమని ఒక మహిళ నిలదీసిందని తెలిపారు. ఒక దేశ ప్రధానమంత్రితో ఒక గ్రామ మహిళ అలా మాట్లాడారని అన్నారు. రాజీవ్ గాంధీతో అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదని అన్నారు. కానీ ఈ రోజు ప్రతి ఒక్కరు భయపడాల్సి వస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు హక్కుల గురించి మాట్లాడితే పోలీసులు కొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. అవసరమైతే అధికారులు మీ నోరు కూడా మూయిస్తారని, కానీ ఆ రోజుల్లో అలా లేదని పేర్కొన్నారు. మన దేశ రాజకీయాలకు మహాత్మాగాంధీ పునాది వేశారని, అందులో ప్రజలే సుప్రీం అని వెల్లడించారు. బీహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందని జోస్యం చెప్పారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

# రైనా, ధావన్‌కు ఈడీ బిగ్ షాక్.. రూ. 11 కోట్ల ఆస్తులు జప్తు

- మొదటి పేజీ తరువాయి

పేరు మీద ఉన్న రూ. 6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్‌కు చెందిన రూ. 4.5 కోట్ల విలువైన స్థిరాస్తి ఉన్నాయని వివరించారు. దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. 1%ఇదీవ్% అనుబంధ సంస్థలను ప్రమోట్ చేసేందుకు రైనా, ధవన్‌లు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ప్రమోషన్ల కోసం వారికి అందిన చెల్లింపులను, వాటి అక్రమ మూలాలను దాచిపెట్టేందుకు క్లిష్టమైన విదేశీ లావాదేవీల ద్వారా మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ సొమ్మును బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా 1xBet దేశవ్యాప్తంగా 6,000కు పైగా అకౌంట్ల ద్వారా భారీ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు ఈడీ కనుగొంది. వినియోగదారుల నుంచి సేకరించిన నిధులను సరైన కేవైసీ లేకుండా పలు పేమెంట్ గేట్‌వేల ద్వారా మళ్లించి, నిధుల మూలాలను మరుగుపరిచినట్లు వెల్లడైంది. నాలుగు పేమెంట్ గేట్‌వేలపై జరిపిన సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని, 60 బ్యాంకు ఖాతాల్లోని రూ. 4 కోట్లకు పైగా నిధులను ఫ్రీజ్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు రూ. 1,000 కోట్లకు పైగా మనీ లాండరింగ్ జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈడీ కీలక సూచనలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. సున్నితమైన బ్యాంక్ ఖాతా వివరాలను గుర్తుతెలియని సంస్థలతో పంచుకోవద్దని కోరింది. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించినట్లు తేలితే మనీ లాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూా%) కింద ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు.

# బానిసత్వం కన్నా మరణమే మేలు.. లొంగే ప్రసక్తే లేదు

- మొదటి పేజీ తరువాయి

గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని దుయ్యబట్టారు. మే 9, నవంబర్ 26 మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. పోలీసులు, భద్రతా సిబ్బంది తమ పార్టీ (పీటీఐ) కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు. "నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేం. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదు" అని ఆయన పేర్కొన్నారు.

తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపించారు. "బానిసత్వంలో బతకడం కన్నా మరణమే మేలు. అసిమ్ మునీర్ నాపై, నా భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన ఎన్ని చేసినా సరే, నేను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని తేల్చి చెప్పారు.

**షెహబాజ్‌తో చర్చలు లేవు**

ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు.

షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతో గానీ, సైనిక నాయకత్వంతో గానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు. "సమాధానం చెప్పే ముందు అనుమతి తీసుకునే ప్రధాని ఉన్న కీలుబొమ్మ ప్రభుత్వంతో మాట్లాడటం వృథా" అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో చర్చలకు ప్రయత్నించిన ప్రతిసారీ అణచివేత మరింత పెరిగిందని, అందువల్ల చర్చలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు.

# బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్..

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో, తొలి దశలో భాగంగా 121 నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. మిగిలిన స్థానాలకు నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**డిప్యూటీ సీఎం కారుపై దాడికి యత్నం**

తొలి విడత పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే ముగిసినప్పటికీ, లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు.

లఖిసరాయ్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కొందరు వ్యక్తులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనంపై చెప్పులు, పేడ విసిరి, 'ముర్దాబాద్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన వాహనం ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒక్క ఘటన మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

# గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని.. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది

- మొదటి పేజీ తరువాయి

మత్తు'గా ఆయన అభివర్ణించారు. గురువారం బీహార్‌లోని పూర్ణియాలో జరిగిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "మీ ప్రధానమంత్రి ఇక్కడికి వచ్చి మీకు 21వ శతాబ్దపు మత్తును ఇచ్చారని చెప్పారు. గతంలో మద్యం లేదా డ్రగ్స్‌తో జరిగే పని, ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో జరుగుతోంది. యువత 24 గంటలూ రీల్స్ చూస్తూనే ఉన్నారు" అని అన్నారు. సభకు హాజరైన వారిని ఉద్దేశించి, "ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో మీ జేబుల్లోకి ఎంత డబ్బు వచ్చింది? మీకు ఉద్యోగాలు కావాలా? లేక ఇన్‌స్టాగ్రామ్ కావాలా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీ భారత యువత ఉపాధిని లాక్కొని, దాన్ని చైనా యువతకు అప్పగించారని రాహుల్ ఆరోపించారు. "ఆయన మీ ఉపాధిని తీసివేసి చైనాకు ఇచ్చానని మీకు చెప్పరు. బీహార్ యువతను కార్మికులుగా మార్చేశారు" అని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో బీహార్ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, అదే సమయంలో కొద్దిమంది బడా పారిశ్రామికవేత్తలు మాత్రమే లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై కూడా రాహుల్ విమర్శలు గుప్పించారు. ఆయన "రిమోట్ కంట్రోల్" ప్రధాని మోదీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఓట్ల దొంగతనాన్ని ప్రతిఘటించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని" యువ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన, విశ్వవిద్యాలయాల నిర్మాణం, ప్రపంచ స్థాయి నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించి బీహార్ విద్యా వైభవాన్ని తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. "మేము మీ జేబుల్లో డబ్బు పెట్టాలనుకుంటున్నాం, బిలియనీర్ల జేబుల్లో కాదు" అని రాహుల్ స్పష్టం చేశారు. తమ మహాఘట్‌బంధన్ ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

# టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (%బూ్రా%) ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# విశాఖ నుంచి జయపుర వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధం

- మొదటి పేజీ తరువాయి

పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు దిగిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలార్పారు

**ఘటనపై మంత్రి సంధ్యారాణి ఆరా**

బస్సు ప్రమాదంపై అధికారులను అడిగి మంత్రి సంధ్యారాణి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాద విషయం తెలియగానే ఆమె ఘటనాస్థలికి అగ్నిమాపక వాహనాన్ని పంపారు. ఘటనపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదించాలని ఆమె ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మంత్రికి అధికారులు తెలిపారు.

**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు: మంత్రి అచ్చెన్నాయుడు**

ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని మంత్రికి ఎస్పీ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ సంయుక్తంగా డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

# మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

- మొదటి పేజీ తరువాయి

అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

# ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# ఆధార్ క్యాంపును వినియోగించుకోవాలి..




**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 6**

పుల్లల చెరువు మండలంలోని గారపెంట చెంచు గూడెంలో అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ టి రామారావు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో కె వెంకట శివ ప్రసాద్ ఆదేశాల మేరకు ఏరియా కోఆర్డినేటర్ ఏ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధార్ కార్డులు లేని వారు కార్డులో తప్పులు ఉన్న వారు వేలిముద్రలు పడకపోయిన వారు చిరునామా మార్పులు ఉన్నవారు ఈ క్యాంపులో సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా 3 ఆధార్ ఎన్రోల్మెంట్లు 25 అప్డేట్లు పూర్తయ్యాయి. ఐటీడీఏ తరపున కంప్యూటర్ ఆపరేటర్లు సుబ్బు, సుభాష్, గోపి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గారపెంట పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, అసిస్ట్ సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ హనుమంతరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ రాజలక్ష్మి, శామ్యూల్, పోలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్ పవర్ ప్రకాశం



# ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో
# మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

- భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు.
- మోచర్ల వద్ద భారీ గజమాలతో ఘన స్వాగతం.
- పసుపు మయంగా మారిన జాతీయ రహదారి.
- అర్జీలు స్వీకరించి, ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.
- మంత్రి లోకేష్ తో సెల్ఫీల కోసం ఎగబడ్డ యువత.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 06**

ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి భానుచందర్ ల మృతికి సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించుటకు దగదర్తి కి వెళుతున్న రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ - విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మండలంలోని మోచర్ల వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. పార్టీ జెండాలు, పుష్పగుచ్ఛాలు, జై తెలుగుదేశం నినాదాలతో ఆ ప్రాంతం పసుపుమయంగా మారి, పండుగ వాతావరణాన్ని తలపించింది. మంత్రి నారా లోకేష్ ను చూసేందుకు కందుకూరు నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మోచర్ల వద్ద మంత్రి లోకేష్ తన కారును ఆపి కారులోంచి దిగి టీడీపీ శ్రేణులకు, ప్రజలకు చేతులు ఊపుతూ, నమస్కారం తెలుపుతూ అభివాదం చేశారు. అనంతరం లోకేష్ ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. మంత్రి లోకేష్ తో సెల్ఫీలు దిగేందుకు టీడీపీ శ్రేణులు, ప్రజలు, ముఖ్యంగా యువత పోటీ పడ్డారు. దీనితో మంత్రి లోకేష్ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, ఫోటోలు దిగుతూ ముందుకు సాగి తన పర్యటనను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు చల్లా శ్రీనివాసులు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజుతో పాటు మిగతా మండలాల పార్టీ అధ్యక్షులు, కందుకూరు నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుపరిపాలన లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలి

### - రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 06**

దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనడం జరిగింది. ఈ డేటా ఆధారిత సదస్సుకు ఒంగోలు కలెక్టరేట్ నుంచి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలన్నారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను నిర్దేశించుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగించడం జరుగుతుందన్నారు. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందన్నారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని, డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధులు వ్యయం సమర్థంగా జరగాలని, ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని, ఈ పరిస్థితి అంతా మారిపోవాలని, కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలన్నారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలన్నారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని సూచించారు.






# హాస్టల్స్ ను విజిలెన్స్ అధికారులు
# తనికీ చేయరా?

### స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ లు పట్టించుకోవటం లేదు
### డిపార్ట్మెంట్ అధికారులు ముందుగానే సమాచారం ఇచ్చి వచ్చి తనికీలు
### అన్ని సర్దుబాటు చేసుకొని సిద్ధంగా ఉంటున్న వార్డెన్లు
### పిల్లలు లేక పోయినా ఇంటింటికి తిరిగి పిలుచుకు వచ్చి
### లెక్కకు చూపించటం పరిపాటి గా మారింది

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 6**

గిద్దలూరు, సబ్ డివిజన్ లో బిసి ఎస్సి ఎస్టి వసతి గృహాల ను విజిలెన్స్ అధికారులు ఇటీవల కాలంలో తనికీలు నిర్వహించటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వసతి గృహాల్లో బోర్డర్స్ కు ఫోటో రికగ్నిషన్ (ఎఫ్ ఆర్ ఎస్) అని ప్రవేశ పెట్టారు. కానీ అందుకు సరైన లోకేషన్ నిర్ధారణ చేయక పోవడం తో బోర్డర్స్ ఇంటిదగ్గర ఉన్నా స్కూలు లోఉన్నా ఎఫ్ ఆర్ ఎస్ పడుతుంది. అంటే ఆపిల్లవాడు వసతి గృహంలో ఉన్నట్లే లెక్కా హాజరు అయినట్లే . మాములుగా అయితే వసతి గృహ ప్రాంగణంలో ఉంటేనే ఎఫ్ ఆర్ ఎస్ పడాలి కానీ అందుకు భిన్నంగా వసతి గృహ సంక్షేమాధికారులు తమకు అనుకూలంగా మార్చుకుని హాజరు ఇంటి వద్ద గాని స్కూల్ వద్దగాని వేఇస్తున్నారు . అయినా పట్టించు కునే నాధుడే లేరు. దీంతో వసతి గృహంలో పిల్లలు నిల్ , హాజరు ఫుల్ గా ఉంది. ఈ విషయం సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులకు స్పష్టంగా తెలుసు .కానీ చూసి చూడనట్లు వెళ్తున్నారు. ఒకవేళ హాస్టల్ తనికీకి స్థానిక అధికారులు వార్డెన్ల లు ముందస్తు సమాచారం ఇచ్చి తనికీకి వెళ్తుంటారు. గతంలో కొందరు వసతి గృహ సంక్షేమాధికారులు వార్డెన్ బండి పైనే వెళ్లి తనికీలు చేసిన సంఘటనలున్నాయి. దీన్ని బట్టి చూస్తే తనికీ ఎట్లా ఉంటుందో ఊహించు కోవచ్చు. ముందుగానే అధికారి వస్తున్నాడని సమాచారం తెలియటం తో , బోర్డర్స్ ను పిలిపించుకుని , కూర్చోపెట్టి, సరుకులు మిగతా నిత్యవసరవస్తువులు సరిచేసి ఉంచుకోవటం జరుగుతుంది. తనికీ అధికారి వెళ్లి చూసి ఆహా ,ఓహో అని రిజిస్టర్ల లో చెక్డ్ ఫౌండ్ కరెక్ట్ అని వ్రాసి రావటమే. గతంలో హాస్టల్స్ ను తహశీల్దార్, ఎంపిడివో లు తరచు తనికీలు చేసేవారు , వారు కూడా పట్టించుకోవటం లేదనే విమర్శలున్నాయి. కొన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు తగ్గ బాత్ రూమ్స్ టాయిలెట్స్ లేవు . ఇవి ఒక్కటే ఉన్నచోట పిల్లల స్నానాలు పానాలెట్ల జరుగుతున్నాయి. హాజరు ఎక్కువ , బిల్లులు పెట్టటం ఎక్కువ , పిల్లలు తక్కువ గా ఉన్నట్లు తెలుస్తుంది. సరైన అజమాయిషీ లేదనే చెప్పాలని పలువురు అంటున్నారు . ఈనేపథ్యంలో విజిలెన్స్ అధికారులు ఒక్క సారిగా అన్ని హాస్టల్స్ ను ఆకస్మిక తనికీలు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. హాస్టల్స్ కు లాబ్ ట్యాప్ లను ఇచ్చారు. కానీ వాటిని ఎందుకు వినియోగిస్తున్నారు? అవి ఎక్కడ ఉన్నాయి, ఉంటే వారానికి ఒక్క సారైనా పిల్లలకు ఆ ల్యాప్ టాప్ ద్వారా వినోదం కలిపించేచర్యలు చేపట్టారా! ఇది సంభదిత అధికారులు గమనించారా!.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న గిద్దలూరు మున్సిపాలిటీ

## 15వ ఆర్థిక సంఘం, ఎల్ ఆర్ ఎస్ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ప్రారంభం

### స్వచ్ఛమైన, సౌకర్యవంతమైన గిద్దలూరు మా లక్ష్యం"- కమిషనర్ రమణబాబు







**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 6:**
గిద్దలూరు పట్టణం వేగవంతమైన అభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేసింది మున్సిపల్ కమిషనర్ రమణబాబు పర్యవేక్షణలో 15వ ఆర్థిక సంఘం,ఎల్ ఆర్ ఎస్ నిధులతో రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.గత నెలలో ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంభం అయిన పనులు నెలరోజుల్లోనే పూర్తికావడం విశేషం. మొత్తం 64 లక్షల రూపాయల విలువైన పనులు పట్టణంలోని పలు కాలనీలలో పూర్తి య్యాయి.అర్బన్ కాలనీ ఫస్ట్ లైన్‌లో 15 లక్షలతో సీసీ రోడ్డు, శ్రీరామ్‌నగర్ మెయిన్ రోడ్డుకు 10 లక్షలు, శ్రీరామ్‌నగర్ హిల్ రోడ్-వన్‌కు 5 లక్షలు, హిల్ స్టేషన్ రోడ్-టూకు 5 లక్షలు, బాలకృష్ణ రెడ్డి నగర్ రోడ్డుకు 6 లక్షలు, బిలాల్ మజీద్ సైడ్ రోడ్డుకు 5 లక్షలు, రామాలయం రోడ్డుకు 5 లక్షలు, ఎస్టీ కాలనీ సీసీ డ్రైన్స్‌కు 10 లక్షలు, విద్యానగర్ రోడ్డుకు 5 లక్షలతో అభివృద్ధి పనులు జరిగాయి .రమణబాబు స్వయంగా పలు ప్రాంతాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. జంగాల కాలనీలో పర్యటించిన సందర్భంగా స్థానికులు చెత్త నీరు నిల్వలు, వర్షాకాలంలో నీటి నిల్వలతో ఏర్పడే ఇబ్బందులను వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ డ్రైనేజీ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యలను కమిషనర్ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి అదనపు నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంబిస్తామని అన్నారు.పట్టణ శివారు ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పదంలో నగరం రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు ప్రారంభమవడంతో ప్రజలలో హర్షం నెలకొంది."స్వచ్ఛమైన, సౌకర్యవంతమైన గిద్దలూరు మా లక్ష్యం. పట్టణ అభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యవసరం" అని మున్సిపల్ కమిషనర్ రమణబాబు వెల్లడించారు. ఈ పరిశీలనలో ఏఇ రవింద్ర, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# శివం ఫౌండేషన్ శ్రీహరి సేవలు అభినందనీయం

**- సినీ నటుడు అజయ్ ఘోష్**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 06**
శివం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరముల నుంచి ప్రతిరోజు ఆకలితో ఉన్నవారికి ఆకలి తీరుస్తూ వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని ప్రముఖ సినీ నటులు అజయ్ ఘోష అన్నారు. గురువారం ఎడ్లపల్లి రామబ్రహ్మం పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల నందు నిస్సహాయులైన పేదలకు దివ్యాంగుడు కోటి సత్యనారాయణ కు ట్రై సైకిలు చిన్ను బోయిన రవణమ్మకు కుట్టు మిషను కిడ్నీ బాధితురాలు వెంకట లక్ష్మమ్మ వైద్య ఖర్చులకు పోతు తిరుపతమ్మకు పెళ్లి ఖర్చులకు డబ్బు కొట్టు శీనయ్య మందులకు ఐదుగురుకి కలిపి 50 వేలు ఆర్థిక సాయం సినీ నటులు అజయ్ ఘోష్ అందజేశారు. రామబ్రహ్మం పుట్టినరోజు సందర్భంగా పేదల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివం సంచార వాహనం ద్వారా 300 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, కొల్లా మధు సుహారి సురేష్, పఠాన్ కరిముల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న సేవలో ఎమ్మెల్యే దామచర్ల

**- త్రిపురాంతకంలో ప్రత్యేక పూజలు**







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 06**
శ్రీశైలం శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవస్థానం నందు కుటుంబ సభ్యులతో కలిసి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మల్లన్న స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రం త్రిపురాంతకంలో దామచర్ల జనార్ధన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనార్ధన్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించడంతో పాటు వేద ఆశీర్వచనం అందజేశారు.

# పామూరు సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ నవంబర్ 6**
కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాకినేని శ్రీనివాసరావును గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, కనకదుర్గ అమ్మవారి పట్టు వస్త్రాన్ని బహుకరించారు. ఈసందర్భంగా వారు సీఐతో పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పామూరు పట్టణంలో ప్రధాన సమస్య ట్రాఫిక్ ను నియంత్రించాలని, హైవేపై జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావును దారపనేని, బైరెడ్డి కోరారు. సీఐని సన్మానించిన వారిలో మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యరశింగు రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## తరలిరండి నవంబర్ 8 9 తేదీలలో దర్శి లో

# సి ఐ టి యు జిల్లా మహాసభలు



**దొనకొండ నవంబర్ 6 పెన్ పవర్ :**
సిఐటియు 13వ మహాసభ దర్శిలో నవంబర్ 8 9 తేదీన ర్యాలీ బహిరంగ సభ జరపబడును. ఈ మహాసభకు కర్షకులు, కార్మికులు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లు, అంగన్వాడీలు, ఆశా వర్కర్స్, మిడ్ డే మీల్స్, వీ ఏ ఓ లు, వీఆర్ఏలు, బిల్డింగ్ వర్కర్స్, వ్యవసాయ కార్మికులు, రైతులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, తదితర రంగాల కార్మికులు దర్శిలో జరగబోయే ప్రకాశం జిల్లా సిఐటియు ప్రకాశం జిల్లా సిఐటియు మహాసభల ను జయప్రదం చేయాలని దొనకొండ మండల సిఐటియు కన్వీనర్ చి రుపల్లి అంజయ్య తెలపడం జరిగింది. ప్రకాశం జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తున్నదని. వ్యవసాయరంగాన్ని దివాలా తీయిస్తున్నది. పారిశ్రామిక సంక్షోభవాన్ని నివారించుటకు చర్యలు తీసుకోవడం లేదు. పైగా కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుక వచ్చి కార్పొటు శక్తులకు ఊడిగం చేస్తున్నది. మరోవైపు ప్రజలకు ఐక్యతకు విఘాతం కలిగించే మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నది. నియంతృత విధానాన్ని అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపవాస్యం చేస్తున్నది. రాష్ట్ర హక్కులను హరిస్తూ సామెత స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడుతున్నది. కార్మిక వర్గ పోరాటాలు పెరుగుతున్నాయి. రాబోయే కాలంలో ఈ ఉద్యమాల ఉధృతికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సిఐటి పిలుపునిస్తుంది. గత ప్రభుత్వ అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాలపై రాష్ట్రంలో ఉద్యమాలు నడిచాయి. ఆ ప్రభుత్వం ఓడిపోయి టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ నేడు ఆ హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పెంపుదల ఆర్థిక కోరికల పరిష్కారం చేయడం లేదు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది జీతాలు వేతనాలు పెంచడం. రెగ్యులరైజేషన్ వుసే లేదు, స్కీము వర్కర్ల వేతనాలు పెంపుదల, ఉద్యోగ భద్రత చట్టబద్ధత సౌకర్యాలు అమలుకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. అసంఘటిత కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదు. పైగా పని గంటలు పెంచుతున్నది కార్మికుల హక్కుల భంగం కలిగించే అనేక అంశాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నది. జిల్లాలో పారిశ్రామిక సంక్షోభం కారణంగా కార్మికుల ఉపాధి తగ్గిపోతున్నది. వన్ పిక్, దొనకొండ పారిశ్రామికంగా కారిడార్,నింజులలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలు ఊసులేనందున నిరుద్యోగులకు ఉపాధి దక్కటం లేదు. ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుపై ప్రభుత్వం శ్రద్ధ చూపటం లేదు. ఈ నేపథ్యంలో కార్మిక వర్గాలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు భావిస్తున్నది అందులో భాగంగా దర్శిలో జరిగే ప్రదర్శన బహిరంగ సభకు తల్లి రావాలని సిఐటి ప్రకాశం జిల్లా కమిటీ విజ్ఞప్తిస్తుందని ప్రకాశం జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలా సుబ్బారావు మాట్లాడటం జరిగింది. ఈ ప్రచార జాత దొనకొండ ప్రాంతంలోని అనే గ్రామాల్లో ప్రచారించి దొనకొండ బస్టాండ్ సెంటర్లో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కెవి పిచ్చయ్య , కురవాడి రామయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, కోలా కిరణ్ కుమార్, జాను, మోహన్ రావు, కోటేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అఖండజ్యోతి వెలిగించి మహాశివుని పల్లకి సేవలో ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 6**
గిద్దలూరు పట్టణం వెలసిన శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీకపౌర్ణమి సందర్భంగా కమిటివారు ఏర్పాటు చేసిన జ్వాల తోరణం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం స్వామి వారికి జ్వాల తోరణం ను వెలిగించి పరమశివుని పల్లకీ సేవలో పాల్గొన్నారు ఆలయ అర్చకులు క్రిష్ణ కిషోర్ కు శేషవస్త్రం బహుకరించి వేదాశీస్సులు అందజేసి తీర్ధ ప్రసాదాలు నొసంగారు సమర్పించారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు , దప్పిలి భాస్కర్ రెడ్డి , పిడతల రమేష్ రెడ్డి , మండల , పట్టణ కౌన్సిలర్లు నాయకులు , తదితర నాయకులు భక్తులు పాల్గొన్నారు అనంతరం రుద్రాభిషేకం మహోత్సవం లో గిద్దలూరు పట్టణం వాసవీ కళ్యాణ మండపంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వాసవీదేవి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన శివునికి రుద్రాభిషేకం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని శివజ్యోతి వెలిగించి శివ రుద్రఅభిషేకం చేశారు అనంతరం స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమంలో దమ్మాల జనార్దన్,కోమరోలు మండల అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీన ,,11 వ వార్డ్ కౌన్సిలర్ లోక్కురమేష్ , సంపత్ కుమార్ రెడ్డి , వాసవీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బండ్లమూడి బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం

**-రిలీఫ్ చెక్కులను అందజేసిన జాయింట్ కలెక్టర్**



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 06**
చీమకుర్తి మండలం బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ చెప్పారు. ఈ ఘటనలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు కావడంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు రిలీఫ్ కింద గురువారం ఆయన ఆర్థిక సహాయం అందించారు. కంట్లం ఏసుదాసుకు రూ.50 వేలు, కంట్లం రామయ్యకు రూ.25 వేలు, కంట్లం ఎలీసమ్మకు రూ.25 వేలు, కంట్లం ఏసేపుకు రూ.25 వేలు విలువైన బ్యాంకు చెక్కులను ఇచ్చారు. బాధితులకు అందిస్తున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంట డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, చీమకుర్తి తహసిల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

# మద్యం సేవించి వాహనాలను నడిపిన పలువురికి జైలు శిక్ష, జరిమానాలు.



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 6**
మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలోని నిందితులకు గురువారం గిద్దలూరు కోర్టు న్యాయమూర్తి భరత్ చంద్ర జైలు శిక్ష, జరిమానాలు విధిస్తూ తీర్పు చెప్పారని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. కొమరోలు మండల పరిధిలో మద్యం తాగి ఆటో నడిపిన చోదకునికి 27 రోజుల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ గిద్దలూరు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి భరత్ చంద్ర విధిస్తూ తీర్పు చెప్పారు. అలాగే మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన మరో నలుగురికి 19 రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. అలాగే మద్యం తాగి ద్విచక్ర వాహనం నడిపిన మరో వ్యక్తికి 25 రోజులు జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించగా, మద్యం మత్తులో ద్విచక్ర వాహనం నడిపిన ఇంకొక వ్యక్తికి 30 రోజులు జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించారని ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని, అలాంటి వారికి జైలు శిక్ష ,జరిమానా తప్పదని కొమరోలు ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన నరేష్ రెడ్డి హై స్కూల్ విద్యార్థిని ఎం ప్రణవి

## జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రణవి.

## ప్రణవిని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన నరేష్ రెడ్డి హై స్కూల్ డైరెక్టర్లు ఎస్.వి రామకృష్ణారెడ్డి, సందీప్ రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ నవంబరు 6**

ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీ జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో కొమరోలు మండలం కొమరోలు లోని నరేష్ రెడ్డి హై స్కూల్ విద్యార్థిని ఎం ప్రణవి విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 5వ తేదీ మార్కాపురంలో నిర్వహించిన డివిజన్ స్థాయి పోటీలలో ప్రణవి రాణించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది ఈనెల ఆరవ తేదీ గురువారం ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో భాగంగా అండర్ 14 విభాగంలో 600 మీటర్ల రన్నింగ్ పోటీలలో పాల్గొన్న ఎం ప్రణవి తన ప్రతిభను కనపరచి ద్వితీయ విజేతగా ఎంపికయింది దీనితో ఎం ప్రణవిని ప్రకాశం జిల్లా గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్ పోటీలకు ఎంపిక చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎం ప్రణవి జిల్లా స్థాయి పోటీలలో రాణించి విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కొమరోలు లోని నరేష్ రెడ్డి హై స్కూల్ డైరెక్టర్లు ఎస్వీ రామకృష్ణారెడ్డి, కె. సందీప్ రెడ్డి తోపాటు నరేష్ రెడ్డి హై స్కూల్ ఉపాధ్యాయులు , బోధనేతర సిబ్బంది , ప్రణవి తల్లిదండ్రులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రణవిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రణవి రాణించి విజేతగా, విజయ దరహాసంతో తిరిగి రావాలని, నరేష్ రెడ్డి పాఠశాలకు కొమరోలు మండలానికి, ఆమె తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టాలని వారు ఆకాంక్షిస్తూ ప్రణితకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రణితకు మంచి శిక్షణ ఇచ్చి అథ్లెటిక్స్ లో మెలుకువలు నేర్పి తీర్చి దిద్దిన నరేష్ రెడ్డి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి రంగస్వామిని ఆ పాఠశాల డైరెక్టర్ ఎస్.వి రామకృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ఉభయ దేవాలయాలను దర్శించుకున్న ఒంగోలు శాసనసభ్యులు

## కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు జనార్దన్ రావు దంపతులు.



**త్రిపురాంతకం పెన్ పవర్ నవంబర్ 06**

త్రిపురాంతకం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి మరియు శ్రీమత్ బాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి ఆలయాల్లో కార్తీకమాసంలో గురువారం ప్రత్యేక పూజల్లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు వారు దంపతులు పాల్గొన్నారు. వీరికి ఆలయ సిబ్బంది మంగళ వాయిద్యలతో పూర్ణకుంభం తో ఘన స్వాగతః పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందించారు.వైపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్ బాబు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వీరివెంట ఆలయ ఈఓ అనిల్ ఆలయ సిబ్బంది, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు తెలుగుదేం మండల కన్వీనర్ వలరాజు,దేవినేని చలమయ్య,లక్ష్మణ్ చౌదరి అన్ని మండలాల కన్వీనర్ మండల తెలుగు యువత అధ్యక్షులు గుత్తా చంటి ఓట్ల వెంకటేశ్వర్లు, మల్లెల అల్లూరి రెడ్డి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరులో ముగిసిన టీటీడీ ధార్మిక ఉపన్యాసాలు

## - ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రిని ఘనంగా సన్మానించిన నిర్వాహకులు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 06**

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 30వ తేదీన ప్రారంభమైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమాలు బుధ వారం రాత్రితో వైభవంగా ముగిసాయి. భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి వారం రోజులపాటు పలు ఆధ్యాత్మిక అంశాలతో పాటు భక్తి మార్గానికి సంబంధించిన పలు అంశాలపై భక్తులకు అవగాహన కల్పించారు. మల్లీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి.. జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి తదితరులు ప్రవచన కర్త ఎం వి ఎస్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. అల్లూరులో వారం రోజులపాటు ఆధ్యాత్మిక అంశాలపై ప్రసంగించే అవకాశం తనకు కల్పించిన ఆలయ ధర్మకర్తలకు నిర్వాహకులకు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉన్నతాధి కారులకు, ప్రకాశం జిల్లా శాఖ ప్రోగ్రామ్ అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ, విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ తదితరులకు ఎం వి ఎస్ శాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు.

# విష్ణు స్వరూప్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి కుటుంబ సభ్యులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 6**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారి అల్లుడు మాజీ మంత్రి ఎమ్మెల్సీ చెన్నంశెట్టి రామచంద్రయ్య గారి కుమారుడు విష్ణు స్వరూప్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం కడప పట్టణంలోని సాయి శ్రీనివాస గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు పాల్గొని విష్ణు స్వరూప్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో రక్షిత ఫార్మసీ అధినేత చందన రామేశ్వరావు ,ప్రముఖ పారిశ్రామిక వేత్త ,టి గిరిధర్ రెడ్డి, అడ్వైకేట్ మహేందర్ రెడ్డి .కదిరి ప్రకాశ్ రావు, కదిరి పిచ్చయ్య ,కదిరి రమణయ్య,నున్నా నారాయణ,తదితరులు పాల్గొన్నారు.





# కందూరి(మొక్కుబడి) మహోత్సవంలో ముత్తుముల కృష్ణ కిషోర్





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 6**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో సయ్యద్మియా స్వామి దర్గా లో గిద్దలూరు మండల కోఆప్షన్ సభ్యులు పఠాన్ సయ్యద్ పీరాఖాన్ నిర్వహించిన కందూరి (మొక్కుబడి) మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. దర్గాలో ఆయన ప్రత్యేక దువా నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం పొంది, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు . ఈసందర్భంగా ముత్తుముల ను దర్గాకమిటి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు కృష్ణ కిషోర్ కు దర్గా మర్యాదలతో సాదర స్వాగతం పలికారు కార్యక్రమంలో గిద్దలూరు , కోమరోలు మండల అధ్యక్షులు మార్తల సుబ్బారెడ్డి, బొనేని వెంకటేశ్వర్లు , ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, సయ్యద్ మహబూబ్ భాషా (గిద్దలూరు మైనారిటీ అధ్యక్షులు),పఠాన్ సయ్యద్ మియా, చిన్న సయ్యద్ మియా,చిన్న వలి,భాషా, రామసుబ్బారెడ్డి ,బద్రి గోపాలరెడ్డి, కంకర వెంకటరెడ్డి, చిన్నా,శేఖర్, కిరణ్,క్రిష్ణ,తదితర మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధంతోనే దేశానికి వెలుగు

## బౌద్ధ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో పాద యాత్ర




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 06**

పౌర్ణమి నేపథ్యంలో ఒంగోలు బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఒంగోలు నందు నిర్వహించిన బౌద్ధ ధర్మ ప్రచార పాదయాత్రను కార్యకర్తలు భారీ వర్షానకి తడుస్తూ యాత్ర కొనసాగించారు.కార్యకర్తల నిబద్ధత పట్టణ ప్రజలను ఆలోచింప చేసింది. బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అనే త్రిశరణాలు మారు మ్రోగుతూ వీనుల విందు కావించాయి. గాలికి రెపరెపలాడుతున్న పంచరంగుల పంచశీల జండాలు వీధి దీపాల కాంతికి కొత్త శోభను సంతరించుకుని చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమ నిర్వాహకులు, ఓ.పి.డి.ఆర్ రాష్ట అధ్యక్షుడు చావలి సుధాకరరావు మాట్లాడుతూ నేటి యువత గౌతమ బుద్ధుని బోధనలు అధ్యయనం చేసి, పంచశీల సూత్రాలను ఆచరించుట ద్వారా విలవలు కలిగిన పౌర సమాజాన్ని నిర్మించ వచ్చని తెలియజేశారు.ప్రకాశం భవనం వద్ద గల మంచి పుస్తకం షాపు దగ్గర నుండి ట్రంకు రోడ్డు లోని పాత మార్కెట్, అద్దంకి బస్టాండ్ సెంటరు మీదుగా ఆర్ టి సి డిపో వరకు పాదయాత్ర నిర్వహించారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య మాట్లాడుతూ బౌద్ధ మూలాలున్న భారత రాజ్యాంగం పౌరులకు స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి కనీస హక్కులకు హామీ యిచ్చిందనీ, కానీ పాలకుల నిర్లక్ష్యం వలన అవి అమలు కావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు లక్ష్మీ నారాయణ, ఐ.పి.ఎల్ పార్టీ అధ్యక్షుడు దాసరి సుందరం, చైతన్య ప్రసాదు, వి.ఆర్.ఒ సుబ్బారావు, షేక్.హరికృష్ణ, టి.వెంకట స్వామి, గిరిజన హక్కుల నాయకులు పి. సత్యం, జి.వి.బి.ఆచారి, మురహరి రావు, షేక్. మహబూబ్ బాషా, పిన్నికి శ్రీనివాసరావు, జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ 26న ప్రదర్శన

## - జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ పిలుపు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 06**




ఎన్నికలకు ముందు వాగ్దానాలు ఇవ్వటం, గెలిచిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చి దేశీయ రైతాంగాన్ని మోసం చేయటం కేంద్రంలోని బిజెపికి పరిపాటిగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిర్వహించే నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఒంగోలులోని కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి భవన్లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన నిర్వహించే నిరసన ర్యాలీ జయప్రదం కొరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, రైతులు చెరుకూరి వాసు, దాసరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 6**

పొదిలిలో గురువారం నాడు ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం జరిగింది. భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంధ్ర బ్యాంక్ వీధిలో ప్రతి ఇంట స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మండల బిజెపి కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, పి నారాయణ, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సి.ఎస్.పురంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం



**సి.ఎస్.పురం, పెన్ పవర్ నవంబర్ 6**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని సి.ఎస్.పురం పామూరు వెళ్లే రహదారిలో ఉన్న అయ్యప్ప స్వామి పీఠంలో భక్తి స్ఫూర్తి తో పడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉభయ దాతలైన సంగిశెట్టి చరణ్, తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా సాగింది.ఈ సందర్భంగా గురుస్వాములు నాగులస్వామి, లక్ష్మణ్ స్వామి ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి ఉభయ దాతలు పంచామృతాభిషేకం చేసి, శివలింగం మరియు అయ్యప్ప స్వామికి విశేష అలంకరణలు చేశారు. పూజా కార్యక్రమం ముగిసిన అనంతరం మహా పడి వెలిగించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా పీఠం ఆవరణలో మాలధారణ స్వాములు భజనలు, పాటలు హారతులతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉభయ దాతల ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# డయల్ 100/112 నంబర్లకు కాల్ చేసి అసభ్యకరంగా మాట్లాడిన వ్యక్తికి జరిమానా

**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 2**

పుల్లలచెరువు మండలంలోని కొమరోలు గ్రామానికి చెందిన కోటా యోహాన్ అలియాస్ సుధీర్ తండ్రి ఇశ్రాయేలు అనే వ్యక్తి మద్యం మత్తులో ఆదివారం రాత్రి సమయంలో పదేపదే డయల్ 100/112 ఎమర్జెన్సీ నంబర్లకు మరియు పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వారి విలువైన సమయాన్ని వృథా చేసిన ఘటన చోటుచేసుకుంది.ఇక మద్యం మత్తులో గ్రామంలోని రహదారిపైకి వచ్చి బూతులు తిట్టినందున పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎల్ సంపత్ కుమార్ నిందితుడిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచారు.ఈ కేసును విచారించిన మార్కాపురం కోర్టు న్యామూర్తి నిందితుడికి రూ.2000/- జరిమానా విధించగా ఫైన్ చెల్లించలేకపోతే రెండు రోజుల జైలు శిక్ష విధించాలని ఆదేశించింది.మండల ప్రజలకు హెచ్చరికగా పుల్లలచెరువు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ తెలిపారు.ఎమర్జెన్సీ సేవలైన డయల్ 100/112 నంబర్లను అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించాలి. అనవసరంగా ఫోన్ చేసే వ్యక్తులపై న్యూసెన్స్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహించారు



**దొనకొండ నవంబర్ 6 పెన్ పవర్**

మండల కేంద్రంలో నీ విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి ప్రదోషకాలంలో కార్తీకదీపం జ్వాలాతోరణం గుడి ఉత్సవం నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మంగళ వాయిద్యాలతో శంకు నాదాలతో హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతొ మారు మ్రోగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఆశ్రమ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేయగ శ్రీ భైరవానంద స్వామి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు చేశారు అల్పాహారం మంచినీరు అందించారు కార్యక్రమంలో ఆశ్రమ శిష్య కోటి సేవలందించారు.

## మంత్రి నారా లోకేష్‌కు టోల్ ప్లాజా వద్ద స్వాగతం పలికిన నాయకులు





**టంగుటూరు పెన్ పవర్ అక్టోబర్ 6**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటన భాగంగా ఈరోజు కావలి వస్తున్న సందర్భంగా ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్ ప్లాజా వద్ద లోకేష్ గారిని ఒంగోలు ఎంపీమాగుంటశ్రీనివాసరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ సత్యనారాయణ (సత్య), సంతనూతలపాడు ఎమ్మెల్యే బి. విజయ్ కుమార్ టంగుటూరు మాజీ సర్పంచ్ ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంత్ బాబు, టంగుటూరు మండల పార్టీ అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్ మరియు టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున లోకేష్ గారికి ఘన స్వాగతం పలికారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మంది రోగులకు వైద్య పరీక్షలు





**కొమరోలు పెన్ పవర్ నవంబరు 6**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించామని కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య శిబిరం ఇంచార్జ్ సంజయ్ తెలిపారు. కడపలోని పుష్పగిరి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో వైద్య శిబిరం నిర్వహించారు .వైద్య శిబిరానికి కొమరోలు తోపాటు పరిసర గ్రామాల నుంచి వంద మంది రోగులు హాజరు కాగా, వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు .వారిలో 40 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లుగా గుర్తించి వారికి ఆపరేషన్ చేయించుకోవలసిన ఆవశ్యకతను వివరించామని సంజయ్ తెలిపారు. ఆపరేషన్లు చేయించుకొనుటకు ఉత్సాహం చూపించిన రోగులను తమ వాహనంలో కడపలోని తమ పుష్పగిరి ఆసుపత్రి తరలించి, అక్కడ ఉచితంగా ఆపరేషన్లు చేయించి తిరిగి వారిని సురక్షితంగా ఇండ్లకు చేరవేస్తామని సంజయ్ వివరించారు. ఆ కార్యక్రమంలో కడప పుష్పగిరి వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అవగాహన కల్పించాలి

## నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర







**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 6**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురంలో గురువారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతులు మీదుగా పార్టీ జండా ఎగరవేసిన అనంతరం నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై "జై తెలుగుదేశం" నినాదాలతో మారుమోగింది నూతన కార్యాలయం ప్రారంభోత్సవం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా మండల కేంద్రంలో పసుపు జెండాలతో కళకళలాడింది అనంతరం టిడిపి కార్యకర్తలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికీ అవగాహన కల్పించాలని అన్నారు వెలుగొండ ప్రాజెక్ట్ గురించి మా ప్రాంతానికి నిధులు మరియు కనిగిరి నియోజకవర్గ ప్రాంతంలో రోడ్లకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని, సమస్యలను పరిష్కరించుటకు తన వంతు చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత. అవగాహన పెరిగితేనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయని, ప్రజల విశ్వాసం పొందాలంటే ప్రజాసేవే ప్రధాన మార్గమని పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయికి చేర్చడం ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించుటకు ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ఐకమత్యంగా ప్రజలతో మమేకమై పార్టీ మరింత బలోపేతం చేసి విజయం సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, యన్ సి మాలకొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి ,మండల బిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, కువ్వారపు యేసు రత్నం, మండల తెలుగు యువత అధ్యక్షులు కామనబోయిన వెంకటస్వామి, మండల క్లస్టర్ ఇన్చార్జీలు కోనంగి వెంకటకొండయ్య షేక్ రజ్జాబ్ బాషా, కోవిలంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, అట్లూరి రామకృష్ణంరాజు, మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, మాదినేని శ్రీనివాసులు, దాసరి మల్లికార్జున, ఇండ్ల శ్రీనివాసులు, సంధులూరి బాల కాశయ్య, పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన తిరుపతయ్య, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దొర తిరుపతయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు తోట చిన్న, కనిగిరి, పామూరు వెలిగండ్ల, హనుమంతుని పాడు, పీసీపల్లి మండల నాయకులు, స్థానిక మండల నాయకులు, నాయకులు, యువత విభాగం ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి

**పొదిలి , పెన్ పవర్, నవంబర్ 6**



రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా లైవ్ లీ హుడ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దానం చెప్పారు. గురువారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘం అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దానం మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు చెందిన మహిళలు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని కోరారు. స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పథకాలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అందులో భాగంగా మహిళా గ్రూపులకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. శ్రీనిధి పట్ల మహిళలకు అవగాహన కలిగించేందుకు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు ప్రదర్శించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొదిలి వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గోపాలకృష్ణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహ రున్నిసా బేగం, కార్యదర్శి అరుణ, కోశాధికారి సులోచన, వెలుగు రాజయ్య, వెంకటరెడ్డి, దాసు, అకౌంటెంట్ శ్రీదేవి తోపాటు గ్రామ సంఘం అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన రాజుపాలెం హై స్కూల్ విద్యార్థిని టి రేణుక

**అండర్ 14 షాట్ పుట్ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, డిస్కస్ త్రో పోటీలలో తృతీయ స్థానం పొందిన రేణుక**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 6**



ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్ లో గురువారం నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో కొమరోలు మండలం రాజుపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని టి రేణుక విజయ పరంపరలు సాధించింది. ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహిస్తున్న పోటీలలో భాగంగా ఈనెల 5వ తేదీన మార్కాపురంలో నిర్వహించిన డివిజన్ స్థాయి పోటీలలో తన సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు రేణుక ఎంపిక అయింది. ఈనెల ఆరవ తేదీ గురువారం ఒంగోలులోని పివిఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో భాగంగా అండర్ 14 విభాగంలో షాట్ పుట్ పోటీలలో పాల్గొన్న రేణుక ప్రథమ విజేతగా నిలిచింది .డిస్కస్ త్రో పోటీలలో తృతీయ స్థానం సాధించింది .దీనితో ప్రకాశం జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులు రేణుకను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 8 ,9 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి అత్యధిక పోటీలలో రేణుక పాల్గొననున్నది. గ్రామీణ ప్రాంతానికి చెందిన రేణుక రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళతోపాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రేణుక అభినందించారు. అథ్లెటిక్ పోటీలలో మెలుకువలు నేర్పి రేణుకకు మంచి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయిని పరిమళను ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లారపు శ్రీనివాసులు, గ్రామ పెద్దలు అభినందించారు. రేణుక రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరచి విజేతగా తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

# ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను త్వరతగతిన పూర్తి చేయండి

## కొమరోలు గ్రామ సచివాలయాల సిబ్బందికి ఎంపీడీవో సత్యం ఆదేశాలు

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 6**



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం కొమరోలు లోని మూడు గ్రామ సచివాలయాల సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ ఆదేశించారు. గురువారం కొమరోలు గ్రామ సచివాలయం1లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కేవైసీ ,ఎంబీయూ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలు, తోపాటు వివిధ రకాల సర్వేలపై సమీక్ష నిర్వహించారు .ఆ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామ సచివాలయాల సిబ్బంది సమయ పాలన పాటిస్తూ సచివాలయాలకు హాజరుకావాలని, సచివాలయాల విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను పూర్తి చేయాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు ,కొమరోలు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య, కొమరోలు రెండు ,మూడు గ్రామ సచివాలయాల కార్యదర్శి ఓ ఆర్ జనార్దన్ రెడ్డితో పాటు మూడు గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# లోప రహిత ఓటర్ల జాబితా లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 06**

లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఈఆర్వోలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఆర్వో బి.చిన ఓబులేసు, ఈఆర్వోలు, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను సీఈవో వివేక్ యాదవ్ ఈ సందర్భంగా వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతిరోజు రెండు నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో చర్చించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, లోప రహితంగా సాగేలా చూడాలని డిఆర్వో ను కలెక్టర్ ఆదేశించారు. ఏఈఆర్ఓ లు కూడా బిఎల్వోలు, సూపరింటెండెంట్లతో ఇదే మాదిరిగా సమావేశాన్ని నిర్వహించి ఈ ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ మొత్తం ప్రక్రియకు ఒక ప్రణాళికను రూపొందించాలని డిఆర్ఓ కు చెప్పారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాలకు ఈఆర్వోలుగా ఉన్న ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, కుమార్, జాన్సన్, సత్యనారాయణ, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

## అరివేముల 11 కె.వి. ఫీడర్ నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

**విద్యుత్ శాఖ అధికారి రమేష్ వెల్లడి**

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 6**

మండలంలోని అరివేముల 11 కె.వి. ఫీడర్ కు సంబంధించిన మరమ్మతు పనుల నిమిత్తం నేడు (గురువారం) ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీడర్ లైన్లపై అవసరమైన సాంకేతిక పనులు, పరికరాల తనిఖీలు, మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. వినియోగదారులు తాత్కాలికంగా ఏర్పడే అసౌకర్యాన్ని గమనించి శాఖకు సహకరించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.

# తెల్లబర్లీ పొగాకు రైతుల జాబితాలను సిద్ధం చేయాలి

## - వ్యవసాయ శాఖ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశం






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 06**

తెల్ల బర్లీ పొగాకు పండించే రైతుల జాబితాలను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ ఆదేశించారు. గురువారం జిల్లాలో రబీ సీజన్ 2025-26 లో తెల్ల బర్లీ పొగాకు సాగు నియంత్రణ పై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రీజినల్ మేనేజర్, పొగాకు బోర్డు వారితో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ప్రకాశం భవనం లోని స్పందన మీటింగ్ హాల్ లో జరిగినది. ఈ సమావేశంలో తెల్ల బర్లీ పొగాకు పండించే రైతుల నుండి వారి ఉత్పత్తులను కొనుగోలు చేసే విషయం గురించి కంపెనీ ప్రతినిధులతో అవగాహన ఒప్పంద పత్రము చేసుకొనేందుకు కావలసిన మౌళిక సూత్రాలను రూపొందించేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి చర్చించారు. కంపెనీ ప్రతినిధులతో తెల్లబర్లీ పొగాకు ఉత్పత్తులను ఎంఓయు రూపొందించాలని, కంపెనీ ప్రతినిధుల ఫోన్ నెంబర్ లను రైతులకు, వ్యవసాయ అధికారులకు అందుబాటులో ఉంచవలసినదిగా తెలిపారు. ప్రతి ఒక్క రైతు నుండి ఒప్పంద పత్రము ద్వారా తెల్ల బర్లీ పొగాకు ఉత్పత్తులను కొనుగోలు తప్పనిసరిగా చేయవలసినదిగా కోరారు. సమావేశానికి హాజరైన కొంత మంది కంపెనీ ప్రతినిధులు వారి ఉన్నతాధికారులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. అధికారులు, ప్రతినిధులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ ఈనెల 26న ఉదయం 11 గంటలకు పూర్తి వివరాలతో కూడిన సమీక్షా సమావేశం నిర్వహించి 26న జరిగే సమావేశానికి పూర్తి నివేదికలతో వ్యవసాయ శాఖ అధికారులను, కంపెనీ ప్రతినిధులను హాజరు కావలసినదిగా ఆదేశించారు.

## బాపట్ల నియోజకవర్గం నందిరాజుతోట గ్రామంలో భక్తిమయంగా అయ్యప్ప స్వామి పడి పూజా, సద్ది కార్యక్రమం





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 6**

బాపట్ల నందిరాజు తోట శివాలయంలో మరీదు వెంకటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు గురు స్వాముల ఆధ్వర్యంలో ఈరోజు భక్తి పరవశంతో అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమం బాపట్ల ఐ న్యూస్ పరిశా వెంకట్ పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవాని, శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామి సేవలో తరిశారు. ఈ సందర్భంగా బాపట్ల ఐ న్యూస్ రిపోర్టర్ పరిశా వెంకట్ స్వయంగా స్వాములందరికీ సద్ది కార్యక్రమం ఏర్పాటు చేసి సేవాభావాన్ని ప్రదర్శించారు. పాల్గొన్న స్వాములు ఆయన భక్తిని ప్రశంసించి, అయ్యప్ప స్వామి దయ, దివ్య కృప ఎల్లప్పుడూ వెంకట్ పై ఉండాలని ఆశీర్వదించారు. పడి పూజా, సద్ది సేవలతో ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగి, భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నందిరాజుతోట గ్రామ పెద్దలు మరియు అయ్యప్ప భజన భక్తి బృందం పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహానికి భూమిపూజ

### కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 6**

మండల కేంద్రంలోని సి ఎస్ పురంలో దివంగత నేత వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణకు భూమిపూజ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం పోరాడిన మోహన్ రంగా సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆత్మసమర్పణ ప్రజల గుండెల్లో నేటికీ సజీవంగా ఉందని అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం కోసం రంగా చూపిన మార్గం యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, యన్ సి మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, రేనాటి వెంకటేశ్వర్లు, సంగిశెట్టి పేరయ్య నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు జనపాటి రాజా, పోకల మాలకొండయ్య, తోట రవికుమార్, తోట చిన్న, బోయిన రాయుడు, మోహన్ రంగా అభిమానులు స్థానిక కాపు నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బండారు శిరీష

### బండారు శిరీష పేరును సిఫారసు చేస్తూ కేంద్ర కార్యాలయానికి పంపిన గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి, కొమరోలు మండల వైసీపీ నేతలు.

**కొమరోలు పెన్ పవర్ నవంబరు 6**

ప్రకాశం జిల్లా వైసీపీ మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన బండారు శిరీషను నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. బండారు శిరీష వైసీపీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. 2024 లో జరిగిన ఎన్నికలలో గిద్దలూరు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన కుందూరు నాగార్జున రెడ్డిని గెలిపించాలని కోరుతూ చేపట్టిన ప్రచార కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. కాగా వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకాశం జిల్లాలో పలు పదవులకు అభ్యర్థులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాజుపాలెం గ్రామానికి చెందిన బండారు శిరీషను నియమించాలని కోరుతూ కొమరోలు మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,మండల వైసీపీ కన్వీనర్ మేరీగా రవికుమార్ ,మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, తోపాటు పలువురు మండల స్థాయి నాయకులు బండారు శిరీష పేరును ప్రతిపాదించారు. ఆ మేరకు గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి బండారు శిరీష పేరును వైసిపి అధిష్టానానికి సిఫారసు చేశారు. ఆమేరకు కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన బండారు శిరీష ను ప్రకాశం జిల్లా వైసీపీ మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమిస్తూ వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది . తనను వైసిపి జిల్లా మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ,కేంద్ర కార్యాలయ సభ్యులకు, తన పేరును సిఫారసు చేసిన గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డికి, కొమరోలు మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,మండల కన్వీనర్ మేరీగ రవికుమార్, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి తదితర నేతలకు శిరీష ధన్యవాదాలు తెలిపింది. వైసీపీ పార్టీ అభివృద్ధికి శిరీష చేస్తున్న కృషిని గుర్తించి ఆమెకు జిల్లా వైసీపీ మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం పట్ల కొమరోలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు ఎస్ఎం సుభాని ,ఎన్ తిరుపతి రాజు ,జాజం వెంకటరమణ ,సారే సుజాత, మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ షేక్ ఖాసిం సాహెబ్ ,వైసీపీ జిల్లా ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి చెదుల్ల వెంకటరమణారెడ్డి, జిల్లా వైసీపీ బీసీ కమిటీ ప్రధాన కార్యదర్శి సారే జనార్ధన్ నాయుడు, జిల్లా అంగన్వాడీ విభాగం ప్రధాన కార్యదర్శి బంగారు రత్నాలు. డాక్టర్ల విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గోల్కొండ అబ్దుల్ సుభాన్ ,గిద్దలూరు నియోజకవర్గం ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వైసిపి కమిటీ అధ్యక్షులు బంగారు విశ్వరూపం తో పాటు పలువురు సర్పంచులు వైసిపి నేతలు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శిరీషను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 6**

నిరుపేదలకు నిత్యావసర సరుకులను డైలీ బ్రెడ్ మిషన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతినెలా పంపిణీ చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు జిడుగు రాజరత్నం అన్నారు. కర్లపాలెం మండలం లోని యాజలి పంచాయతీ పరిధిలో గల అక్కిరాజు దిబ్బ కాలనిలో నివసిస్తున్న నిరుపేదలకు గురువారం సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజరత్నం నిత్యావసర సరుకుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ముక్కాల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట మున్సిపాలిటీలో రూ.62 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 06**

నరసరావుపేట పట్టణ అభివృద్ధి వేగం పెరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నేతృత్వంలో రూ.62 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు గురువారం జరిగాయి. 11వ వార్డు సీబీఐటీ స్కూల్ లైన్‌లో రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్యూయల్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ పనుల్లో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( పి యు డి ఎ) గ్రాంట్ రూ.25 లక్షలు, బీపీఎస్-ఎల్ఆర్ఎస్ గ్రాంట్ రూ.30 లక్షలు వినియోగించనున్నారు. ప్రతి వీధిలోనూ నీరు నిలవకుండా, వాహనాలు సునాయాసంగా ప్రయాణించేలా చేయడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే 15వ వార్డు కొండలరావుపేటలో మున్సిపల్ జనరల్ ఫండ్‌తో రూ. 7 లక్షల వ్యయంతో నిర్మించిన 400 మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్న పనైనా ప్రజల ఇంటి ముందు వరకు చేర్చడమే నా బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ షేక్ మహమ్మద్ రఫీక్, ఉమ్మడి కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక




**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 6**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలు వివిధ క్రీడాంశముల యందుకు అండర్ -17 కేటగిరీ ఎస్ .దావన్య 100 మీ. పరుగు పందెంలో ప్రథమ స్థానం, సిద్ధార్థ రాహుల్ హై జంప్ లో ప్రథమ స్థానం, దావణ్య, సుశాంత్ , యు.స్వాతి 100 మీ. హడిల్స్ " స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ " వారి ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ ఈవెంట్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి గారు మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ , హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంజ ఈ నెల నవంబర్5.వ. తేదీన జెడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మార్కాపురం నందు ఎస్.జి.ఎఫ్ కమిటీ వారి పర్యవేక్షణలో ఎంపిక చేశారు. జిల్లా స్థాయి వేదిక అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నవంబర్ నెలలో జి.హెచ్.ఎస్ - సింగరాయకొండ నందు జరుగుచున్న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం – పి. శ్యామ్ ప్రసన్న తాంజలి గారు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ , హెచ్. రామా నాయక్ , జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్. అనసూయ దేవి, షేక్ .రహమత్, టి. వెంకట శివ, షేక్ .అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె. ఆవులయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రామా దేవి , కె. ప్రసాద్ ఎం. అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ ఐ.టి టి.నరేష్ అగ్రికల్చర్ యం.కార్తీక్ ఎలక్ట్రానిక్, ఉపాధ్యాయేతర సిబ్బంది బి. సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య , జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని ... ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు , శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ ను, హెచ్.రామా నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎడ్లపాడు పరిధిలో ఆన్లైన్ వ్యభిచారం... మహిళ అరెస్ట్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 06 :**

ఎడ్లపాడు : చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బానాయుడు నేతృత్వంలో పోలీసులు ఈరోజు ఉదయం ఎడ్లపాడు పరిధిలో ఆన్లైన్ ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. పసుమర్రు గ్రామంలో అద్దె ఇంటిలో ఈ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బానాయుడు మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో వ్యభిచారం,కోడి పందాలు, కోతముక్కలు వంటి అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్య కలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఉలవపాడు ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -ప్రమాదం జరగటం దురదృష్టకరం

## గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

## ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 6:**
గురువారం ఉదయం ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని చూసేందుకు వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో, మహిళలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. డ్రైవర్ సహా పదిమంది మహిళలు గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, గాయపడ్డ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. గాయపడిన వారు ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు కాగా, వారిలో రావినూతల బేబీ ప్రసన్నకు రెండు కాళ్లు, రావినూతల లక్ష్మి కు ఒక కాలు విరిగిపోయింది. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని,




మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని అన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధితులు కోలుకొని వారు ఇళ్లకు వెళ్లేంతవరకూ అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ కూడా ఈ ప్రమాదం పై స్పందించారని, బాధితులు త్వరగా కోలుకునేలా సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని



చెప్పారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట చల్లా శ్రీనివాసరావు, దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

# మెంథా తుఫాన్ బాధితులకు కందుకూరు రెడ్ క్రాస్ సాయం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కే అనుష





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 6**
మెంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న విప్పగుంట రోడ్డు వ్యవసాయ మార్కెట్ పక్కన నివసిస్తున్న పేదలకు కందుకూరు సబ్ డివిజన్ తరపున వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు,రగ్గులు ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ కే అనూష చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు రెడ్ క్రాస్ ద్వారా సేవలందించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రెడ్ క్రాస్ ద్వారా సేవలందిస్తున్న చన్నా రామాంజనేయులను ఆమె అభినందించారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు చేతుల మీదుగా ఇద్దరికీ వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకందుకూరు సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా రామాంజనేయులు,డాక్టర్ వైష్ణవి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశా వర్కర్లు కరిమున్నిషా తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలి

### *కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి*

### *మంత్రి నారా లోకేష్ కు కందుకూరు జేఏసి వినతి పత్రం*



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 6:**
కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని కావలి పర్యటనకు రోడ్డు మార్గాన వచ్చిన ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొచర్ల వద్ద స్వాగతం పలికిన సందర్భం లో కందుకూరు జే ఏ సి నేతలు కలసి వినతి పత్రం సమర్పించారు.రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన జిల్లాల పునర్విభజన ను సరిచేసే కార్యక్రమం లో భాగం గా కొత్త జిల్లాల ఏర్పాటు, కొన్ని నియోజక వర్గాలను జిల్లాల నుండి మార్పులు చేయుటకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపద్యం లో కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరు నియోజక వర్గమును తిరిగి ప్రకాశం జిల్లా లో కలుపుటకు గతం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర కందుకూరు వచ్చిన సమయం లో నారా లోకేష్ హామీ ఇచ్చిన నేపధ్యంలో కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలుపుటకు నిర్ణయం అయిన నేపధ్యంలో కొన్ని ప్రసార మాధ్యమాల్లో నెల్లూరు జిల్లా నాయకులు కందుకూరు ను నెల్లూరు జిల్లాలో ఉంచే విధంగా ఒత్తిడి తెస్తున్నారు అని వార్తలు వస్తున్న నేపధ్యం లో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటు వంటి కందుకూరు ను ప్రకాశం జిల్లా లో ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా కలపాలని కందుకూరు జే ఏ సి నేతలు విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద రెవిన్యూ డివిజన్ అయిన కందుకూరు ను నెల్లూరు జిల్లాలో కలిపి అతి చిన్న రెవిన్యూ డివిజన్ గా వైసీపీ ప్రభుత్వం మార్చిందని, దాని ఫలితం గా చాలా డివిజన్ ఆఫీసులు కావలి కి వెళ్ళాయని, కోర్టులో కొంతభాగం సింగరాయకొండ కు తరలిందని వాటి ఫలితంగా జనాభా రాకపోకలు తగ్గి పలు రకాల వ్యాపారాలు దెబ్బతిన్నాయని, జిల్లా కేంద్రం 120 కిలోమీటర్ల దూరంలో ఉన్నందువల్ల ప్రజలు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు, మీరు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నమ్మిన కందుకూరు ప్రజలు కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ను అత్యధిక మెజారిటీ తో గెలిపించారని కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలిపి వీలైనంతవరకు కందుకూరు డివిజన్ ను పునరుద్ధరించాలని వినతి పత్రం లో జే ఏ సి నేతలు నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు దివి శివరాం, జే ఏ సి, తెదేపా, బీజేపీ, సిపిఐ, జనసేన పార్టీల నాయకులు బెజవాడ ప్రసాద్, పాలిటి కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, ఘట్టమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, గోకరాజు మదన్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, గోచిపాతల మోషే, చుండూరి శ్రీను, కొత్తూరి సుధాకర్, రాఘవులు, మువ్వల భూషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చెయ్యాలి



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 6**
మహిళా సంఘాల అభివృద్ధి కోసం సిబ్బంది అహర్నిషలు కృషి చేయాలని డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సిసిలు,విఓఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు మహిళా సంఘాల సభ్యుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.అదే విధంగా మండలంలో స్త్రీనిధికి సంబంధించి రుణాలు మంజూరు చేయడంలో,రుణాలను రికవరీ చెయ్యడంలో వెనకబడి ఉన్నారని సిసిలు,విఓఏల పట్ల అసహనం వ్యక్తం చేశారు.సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా,రుణాల రికవరీలలో వెనకబడి ఉన్న శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిపిఎం అంబేద్కర్,డిపిఎం ఎల్ హెచ్ దానం,స్త్రీనిధి ఏజిఎం ఉదయ్,స్త్రీనిధి మేనేజర్ సులోచన,ఏపిఎం సుధాకర్,సీసీలు మండల సమైక్య అకౌంటెంట్లు మండల సమైక్య అధ్యక్షురాలు,విఓఎలు పాల్గొన్నారు.

# వైకాపా పట్టణ మైనార్టీ అధ్యక్షుడిగా రహీం





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 6**
కందుకూరు పట్టణ వైసిపి మైనార్టీ అధ్యక్షుడిగా షేక్ రహీం ను నియమించారు. అలాగే కందుకూరు పట్టణ వైకాపా మహిళా అధ్యక్షురాలుగా వసంతను నియమించారు. కందుకూరు పట్టణ వైసిపి సోషల్ మీడియా ఇన్చార్జిగా షేక్ ఖాదర్ బాషాను నియమించారు. పట్టణ వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చినమాల కోటేశ్వరరావును నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవి ఇచ్చిన మాజీ శాసనసభ్యులు కందుకూరు వైకాపా ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. వైకాపా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు.

# మంత్రి లోకేష్‌తో కలిసి సుబ్బానాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 6**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సేవలందించిన దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను ఈరోజు ఉదయం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ , నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యన్. ఎం.డి. ఫరూక్ , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , అలాగే జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. దివంగత మాలేపాటి సుబ్బానాయుడు సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , సుబ్బానాయుడు తో తనకు ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని స్మరించుకున్నారు.

# యువ పారిశ్రామికవేత్త రామిశెట్టి వంశీ కృష్ణకు శుభాకాంక్షల వెల్లువ.



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 06**
యువ పారిశ్రామికవేత్త, రామిశెట్టి సేవా ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ మరియు సాఫ్ట్ వేర్ కంపెనీ సీఈఓ , గుడ్లూరు నివాసి అయిన రామిశెట్టి వెంకట వంశీ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు, వివిధ గ్రామాల నాయకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ కు వ్యక్తిగతంగా, సోషల్ మీడియాలో మిత్రులు, అభిమానులు బర్త్ డే విషెస్ తెలిపి కేకులను కట్ చేశారు. పలువురు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే యువపారిశ్రామికవేత్తగా ఎంతో ఎత్తుకు ఎదిగి, మృదుస్వభావం కలిగి, సేవా గుణం, దాతృత్వం, సహృదయత, వినయ సంపన్నత కలిగిన రామిశెట్టి వంశీకృష్ణ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మీకు, మీకుటుంబ సభ్యులకు ఉండాలని వారు కోరారు. యువపారిశ్రామికవేత్తగా మీరు సాధించిన ఈ విజయం నిజంగా ప్రశంసనీయం అని, మీ కృషి, పట్టుదల, దార్శనికత ఎందరో యువతకు స్ఫూర్తిదాయకం అని, మీ భవిష్యత్తు ప్రయాణంలో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, మీ విజయాలు ఇలాగే కొనసాగాలని వారు ఆకాక్షించారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం -కోటి సంతకాల సేకరణ

**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 6**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారం ఎర్రగొండపాలెం శాసనసభ్యులు టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎగువ చెర్లోపల్లి గ్రామంలో గడప గడప కి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న అల్లు రాంభూపాల్ రెడ్డి, కొత్తకోట బాలరాజు, యల్లారావు, గోదా రవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## బిజెపి సీనియర్ నాయకులు పాతూరి నాగభూషణం

### స్వాగతం పలికిన కోలా ఆనంద్





**శ్రీ కాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 6 :**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్,మరియు ప్రోటోకాల్ ఇంచార్జ్ శ్రీ పాతూరి నాగభూషణం,ఆలయ అతిథి గృహం వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆత్మీయస్వాగతం తెలియజేయటం జరిగింది. ఆలయం నందు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం వేద ఆశీర్వచనం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపఠం, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగనది.

## ఘనంగా కాకర్ల సునీల్ 51వ జన్మదిన వేడుకలు





**సీతారామపురం పెన్ పవర్ నవంబర్ 06**
ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ సోదరుడైన కాకర్ల సునీల్ జన్మదిన వేడుకలు సీతారామపురంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు భారీ కేక్ ను కట్ చేసి స్వీట్ల ను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఎన్నికలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజయంలో కాకర్ల సునీల్ కీలక పాత్ర వహించారని,వెనకుండి నియోజకవర్గం అంతా క్యాడర్ ను సమాయత్తం చేసి ఉదయగిరి నియోజకవర్గం లో కూటమి జెండా ఎగరడం లో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, టిడిపి నాయకులు సింగాల నాగేష్, నెలటూరి జాషువా, పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), దేవర వెంకటేశ్వర్లు, భోగినేని కాశీరత్తయ్య(గాంధీ)ఇజ్రాయిల్, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలు డి – ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు....





**సీతారామపురం పెన్ పవర్డనవంబర్ 06**
సీతారామపురం గ్రామంలో ఎల్వీఆర్ కళాశాల సమీపానగల జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణప్ప పేట గ్రామానికి చెందిన తలారి విజయ్ సాగర్ అనే బాలుడికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణప్ప పేట నుంచి పాల ఆటో సీతారామపురం కు వస్తూ మార్గమధ్యంలో జాతీయ రహదారిపై రివర్స్ లో వస్తున్న కూరగాయల ఆటోను ఢీకొంది. ఈ ఘటనలో పాల ఆటోలో ప్రయాణిస్తున్న విజయసాగర్ కుడికాలు విరిగింది. క్షతగాత్రున్ని 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరుకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పవిత్ర దేవాలయాన్ని అపవిత్రం చేసిన వైసీపీ నాయకులు







**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6**
నిన్నటి దినం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అర్ధనారీశ్వర స్వామి దేవాలయం నుంచి వీడియో ద్వారా అవాస్తవాలను మాట్లాడుతూ దేవాలయ పవిత్రత దెబ్బతినెలా భక్తులను మానసికంగా క్రుంగదీసి దేవాలయానికి వెళ్లకుండా చేయాలనే కుట్ర చేయడం దారుణమని తెలిపిన శ్రీకాళహస్తి కూటమి నాయకులు అర్ధనారీశ్వరుని ఆలయాన్ని శుద్ధిపరిచిన దేశంనాయకులు దేవాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నటువంటి ఈవో బాపిరెడ్డి గారిని విమర్శించడం తగదని , అనవసరంగా విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించిన దేశం నాయకులు హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మరోసారి మాట్లాడవద్దు అంటూ బియ్యపుకు హితువు పలికిన.. తెలుగుదేశం పార్టీ నాయకులు.. శ్రీకాళహస్తి దేవస్థానం అనుసంధానమైన అర్ధనారీశ్వరీ స్వామి ఆలయం నందు నిన్న మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆలయం దర్శనానికి వెళ్లిన సందర్భంలో ఆలయం వద్ద నీరు ఉండడం కరెంటు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు, కార్తీక మాసంలో భక్తులు ఇక్కడ కార్తిక దీపాలను వెలిగించుకోవడానికి వస్తారని ఇక్కడ విద్యుత్తు లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేసినట్టు డ్రామాలు చేసారని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆలయం వద్ద గోమూత్రం పసుపు నీళ్లతో శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు,

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి హిందూ మనోభావాలు దెబ్బ తినే విధంగా నిన్న రాత్రి అర్ధనారీశ్వరుని ఆలయం వద్ద మాట్లాడడం హేయమైనచర్యఅన్నారు, అతని రాకతో ఈ ఆలయం అశుద్ధి అయ్యిందని కాబట్టి తెలుగుదేశం నాయకులు గోమూత్రం మరియు పసుపునిలతో శుద్ధి చేపట్టామన్నారు. అర్ధనారీశ్వరుని ఆలయాన్ని తానే నిర్మించానని బియ్యపు మధుసూదన్ రెడ్డి న చెప్పడం కడు విడ్డూరంగా ఉందన్నారు, ఎన్నో తరాల నుంచి ఈ ఆలయం ఎక్కడ నిర్మింపబడి ఉందని మాజీ శాసనసభ్యులు బియ్యపు మసూదన్ రెడ్డికి గుర్తు చేశారు. ఈ ఆలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక గత ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు దోచుకున్న విషయాన్ని మరిచిపోయారా అంటూ బియ్యపు మధు కి గుర్తు చేశారు ,మరో మారు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి మాట్లాడితే చేపడితే తెలుగుదేశం పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోమని తగ్గిన విధంగా బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషిచేయాలి



**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 06**
పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషిచేయాలని అధికారులను శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కోరారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్నతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ డిఈఈగా కొత్తగా విధుల్లో చేరిన జిఎస్ వినోద్ కుమార్ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా సన్మానించారు. అనంతరం అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అధికారులు పాలకవర్గంతో కలిసి సమన్వయంతో పనిచేసి పలమనేరు మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. త్వరలోనే పట్టణ సమీపంలోని కేటెల్ ఫామ్ వద్ద 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. ఇక మార్కెట్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్న నిధులు అవసరమున్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తాను పరిష్కరిస్తానన్నారు. కాబట్టి మార్కెట్ కమిటీ అభివృద్ధిలో అధికారులు మరియు పాలకవర్గం ఏమాత్రం రాజీ పడకుండా వీలైనంత త్వరగా మంచి సౌకర్యాలతో కూడిన మార్కెట్ను రైతులకు అందుబాటులోకి తెద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సంజీవ్ కుమార్,సైట్ ఇంజనీర్ గౌస్ మరియు సిబ్బంది ఉన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ పర్యటనపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 06**
ఈనెల 9న చిత్తూరు జిల్లాలోని పలమనేరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అటవీ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. 9వ తేదీ ఆదివారం డిప్యూటీ సీఎం తిరుపతి నుంచి పలమనేరుకు చేరుకున్న అనంతరం షెడ్యూల్ మేరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ముసలిమడుగు సమీపంలోని హెలిపాడ్ వద్దకు చేరుకున్న అనంతరం డిప్యూటీ సీఎంకు గజమాలతో స్వాగత ఏర్పాట్లు ఉంటాయని ఎఫ్ఆర్వో నారాయణ వివరించారు. అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవం,ఎలిఫెంట్ ఎన్క్లోజర్స్ లో ఏనుగుల విన్యాసాలు వీక్షించిన తర్వాత మావటిలు సిబ్బందితో చర్చిస్తారు. అక్కడినుంచి ఎలిఫెంట్ క్రాల్ సందర్శన,అకిరామియా ప్లాంట్లో చెట్లునాటడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం రైతులతో రచ్చబండ కార్యక్రమం చివరగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేయనున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈకార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని ఆయన



సూచించారు. ఇలా ఉండగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులకు సంబంధించి ఏదేని సమాచారం ఉంటే అధికారులు తెలియజేస్తే డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ జిల్లా మరియు నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి యొక్క లక్ష్యాలపై శిక్షణ తరగతులు





**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 6**
కావలి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కావలి డివిజన్ పరిధిలోని 11 మండలాల పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచులకు సుస్థిర అభివృద్ధి యొక్క లక్ష్యాలపై రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఎంపీపీ ఆలూరి కొండమ్మ, జెడ్పిటిసి జంపాని రాఘవులు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు మరియు సర్పంచులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం క్షేత్రస్థాయిలో స్థానికత్వం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలో 9 థీమ్స్ మీద వీళ్ళకి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజులపాటు పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చే శిక్షణలో మన గ్రామ అభివృద్ధి ఏ విధంగా చేసుకోవాలి వాటి యొక్క లక్ష్యాలు థీమ్స్ గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి ఎంపీడీవో ఎం బ్రహ్మయ్య, వింజమూరు ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి, వల్లేటివారిపాలెం డిప్యూటీ ఎంపీడీవో ఎంవి నారాయణ, ఎం ఓ టి సి లు ఎస్.కె అబ్దుల్ సమద్, రామకృష్ణ, మాధవ, మరియు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### మండల వ్యవసాయ అధికారిని ఏ. లలిత



**కావలి :పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 6**
కావలి మండల పరిధిలోని విత్తనాల దుకాణాలలో గురువారం మండల వ్యవసాయ అధికారిని ఏ.లలిత తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో లలిత మాట్లాడుతూ రబీ సీజన్ మొదలవుతున్న సందర్భంగా కావలి పట్టణంలోని పలు షాపులను తనిఖీ చేయడం జరిగింది అన్నారు. షాపులో పలు రికార్డులను, బిల్ బుక్ లను పరిశీలించారు. అనంతరం పలు షాపుల్లోని కొన్ని రకాల విత్తనాలను శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపించడం జరిగింది అని తెలిపారు. ఎవరైనా షాప్ యజమానులు నాణ్యతలేని విత్తనాలను అమ్మిన , నకిలీ విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైభవంగా ప్రారంభమైన

### కార్తీక మాస లక్ష దీపోత్సవం







**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 6**
కార్తీక మాసాన్ని పురస్కరించుకుని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వీధిలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా చింతా శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులు దీపాలు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు చింత శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి -బొజ్జల బృందమ్మ






**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6 :**
శ్రీకాళహస్తి మండలం మరియు ఏర్పేడు మండలం నుంచి 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారి ఇంటివద్దకె వెళ్లి అందించిన బొజ్జల బృందమ్మ

లబ్ధిదారుల వివరాలు
పంగూరు - మునికృష్ణయ్య -64,348/-
చిందేపల్లి -ఈశ్వరయ్య -84,928/-
సీతారాంపేట - నరసింహులు -35,527/-
ఇసుకతాగేలి -హేమాద్రి -18,000/-
పాతవీరాపురం -మోహనకృష్ణ -1,53,008/-
గుడిమల్లం -జయరాం మొదలెయార్ -43,565/-
గోవిందవరం -శరత్ కుమార్ -2,13,916/-
మునగలపాలెం - రాజేశ్వరి -5,98,109/-
చెల్లూరు -కిరణ్మయి -20,000/-
ముసలిపేడు -వై రామచంద్ర-51,084/-
శ్రీకాళహస్తి మండలం
వెంకటరత్నం -47,547,
నవీన్ రాజు - 53,500

## వేగాని నియంత్రించండి ప్రాణాలను కాపాడుకోండి...

పెళ్లకూరు ఎస్ ఐ కె.నాగరాజు




**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 6**
తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డిఎస్పి చెంచు బాబు ఆధ్వర్యంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు సూచనలు మేరకు పెళ్ళకూరు మండలం లో నాయుడుపేట నుండి తిరుపతి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో వాహనాల వేగ నియంత్రణ చర్యలను తీసుకోవడం జరుగుతుందని, ఈ అధునాతన పరికరంతో ఈ రహదారిపై వెళ్లే వాహనాలు వేగాన్ని పరిశీలించి అతివేగంగా వెళ్లే వాహనాలకు ఫైన్ వేయడం జరుగుతుందని తద్వారా వాహనదారులు అతివేగాన్ని తగ్గించుకోవడం జరుగుతుందని పెళ్ళకూరు ఎస్ ఐ కె. నాగరాజు తెలియజేశారు.

## ప్రజలకు విపిఆర్ నేత్ర ఉత్తమ సేవలు




**నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 6**
ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో విపిఆర్ నేత్ర ఉత్తమ సేవలు అందిస్తోంది. కంటి అద్దాలు తీసుకుని వారి చూపును మెరుగుపరుస్తోంది. గురువారం తిమ్మారెడ్డిపాలెం పంచాయతీలో విపిఆర్ నేత్ర బస్సు ను ఏర్పాటు చేయగా 238 మంది పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 181 మందికి సిబ్బంది కంటి అద్దాలు అక్కడికక్కడే అందజేశారు. సాయంత్రం అయినా కూడా విపిఆర్ నేత్ర సేవలు కొనసాగుతుండటం విశేషం. విపిఆర్ నేత్ర బస్సును శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొండారెడ్డిపాలెం పంచాయతీలోని రామాలయం సమీపంలో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. కావున పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## బుచ్చిరెడ్డిపాలెం నారాయణ పాఠశాలలో ఘనంగా జరిగిన ఈ కిడ్స్ ఎస్ ఎల్ సి కార్యక్రమం






**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 6**
బుచ్చిరెడ్డిపాలెం నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్ గారు ఎస్ ఎల్ సి కార్యక్రమమును పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ముందుగా స్కూల్ ఏ జి ఎం రమణా రెడ్డిగారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాగంగా నర్సరి. పి పి 1 మరియు పి పి 2 తరగతుల కు సంబంధించిన విద్వార్ధులకు సెమిస్టర్ వన్ జూన్ నుండి అక్టోబర్ వరకు జరిగిన అకాడమిక్ ప్రోగ్రాం షెడ్యూల్ లో ఉన్నటువంటి అన్ని సబ్జెక్టుల పాఠ్యంశాలను విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో ఎంతో చక్కగా వివరించటం జరిగింది. ఈ వివరణను ప్రత్యక్షంగా వీక్షించినటువంటి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాలో ఏజీఎం రమణారెడ్డి గారు కోఆర్డినేటర్ దీప్తి గారు ఏవో కృష్ణ మోహన్ వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

## కొత్తపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఉచిత పశువైద్య శిబిరం

లింగ నిర్ధారిత వీర్యం, ఈటీ పద్ధతులపై రైతులకు అవగాహన...




**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 6**
కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ముందుగా కావలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు మల్లారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను సకాలంలో ఎద లక్షణాలు గుర్తించి, కృత్రిమ గర్భాధారణ చేయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం ద్వారా పశువులలో 90% పైగా ఆడదూడలు పొందే అవకాశం ఉందని తెలిపారు. కావలి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ వై.వి కామేశ్వరరావు మాట్లాడుతూ పాడి రైతులు ఏడాదికి ఒక దూడ పొందే విధంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలియజేశారు. స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ బి.వి.ఆర్ నాయక్ పశువులలో ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ పద్ధతి ద్వారా మేలు జాతి దూడలను పొందవచ్చని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పశువులకు విస్తృత చికిత్సలు అందించారు: 55 దూడలకు నట్టల నివారణ, 28 సాధారణ చికిత్సలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు 98 , పశువులకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాటిపండ్ల వెంకటేశ్వర్లు, చిమ్మిలి వెంకటేశ్వర్లు, ఎర్ర మాధవరావు , మరియు గోపాలమిత్ర మాల్యాద్రి, సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ పర్యటన...



**నెల్లూరు: పెన్ పవర్ నవంబర్ 4**
రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజులపాటు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పర్యటిస్తారు. ఈ నెల 8వ తేదీ తిరుపతి జిల్లా పరిధిలోని ఎర్రచందనం డిపోని సందర్శిస్తారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఎర్రచందనం అక్రమ రవాణా, స్మగ్లింగ్ నిరోధంపై టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 9వ తేదీ పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపును సందర్శిస్తారు. కుంకీ ఏనుగుల సంరక్షణతోపాటు, ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ నియంత్రణకు అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధానాలను పరిశీలిస్తారు.

## రాయల చెరువును సందర్శించిన కాంగ్రెస్ నేతలు





**శ్రీ కాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6**
తిరుపతి జిల్లా, కేవీబీ పురం మండలం, పాతపాలెం వద్ద గల రాయలచెరువు ప్రమాదవశాత్తు కట్ట తెగిపోవడంతో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో కల్లతూరు గ్రామం, కలత్తూరు హరిజనవాడ ను సందర్శించి వారిని పరామర్శించి, సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టి నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు, చనిపోయిన పశుసంపదను చూసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా కోశాధికారి వేలు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి,కేవీబీ పురం మండల అధ్యక్షులు శివప్రసాద్, పిచ్చాటూరు మండల అధ్యక్షులు తిరుమల, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగలాపురం మండల అధ్యక్షులు షణ్ముగం, రమేష్, గోపి, సురేంద్ర, సామ్రాట్, అజిత్, సౌందర్ రాజన్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,6:**
సంఘసేవ భావంతో ముందడుగు వేస్తున్న శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్, ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. గూడూరు పట్టణంలోని 1వ వార్డు నందు స్వర్గస్తులైన రాజా కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని శాసన సభ్యుల తరఫున స్థానిక నాయకుడు కస్తూరి గురవయ్య అందజేశారు. కోట మండలం - కోక్కుపాడు పంచాయతీ సూరిశెట్టిపాలెం గ్రామం నందు స్వర్గస్తులైన చింతల పెంచలయ్య కుటుంబానికి రూ. 5,000 సహాయాన్ని శాసన సభ్యుల తరఫున కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, పలగాటి జితేందర్ రెడ్డి, యరటపల్లి శ్యాంప్రసాద్ రెడ్డి మరియు ఇతరులు అందజేశారు. వాకాడు మండలం - తూపిలిపాలెం గ్రామం నందు స్వర్గస్తులైన పార్టీ కార్యకర్త ఈగ రమణమ్మ కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సహాయాన్ని శాసన సభ్యుల తరఫున స్థానిక నాయకుడు గోవిందు అందజేశారు. పార్టీ కార్యకర్తల సేవలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు అండగా ఉంటానని శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ తెలిపారు.

## అమరావతి చుట్టూఓఆర్ఆర్



**రాజమండ్రి, నవంబర్ 6, పెన్ పవర్:** అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

## రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై



**రాజమండ్రి, నవంబర్ 6, ( పెన్ పవర్:**రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేంద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

## పితానికి మంత్రి యోగం..

**ఏలూరు, నవంబర్ 6, పెన్ పవర్:** మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన కంటూ ఒక రోజు వస్తుందని బలంగా నమ్ముతున్నారు. తన ప్రధాన అనుచరులకు కూడా ఇదే చెబుతున్నారట. పితాని సత్యనారాయణ సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపుతడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు ఈసారి మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఎప్పుడూ జరుగుతుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు పితాని సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయినా పార్టీలో ఉండి తిరిగి గెలుపొందారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి దక్కింది. వాసంశెట్టి సుభాష్ కూడా శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన వారే. దీంతో పితాని సత్యనారాయణకు మంత్రి పదవి దక్కకుండా పోయింది. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తొలిసారి గెలిచిన వాసంశెట్టి సుభాష్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, తమ నేత పితాని సత్యనారాయణకు ఖచ్చితంగా విస్తరణలో కేబినెట్ లో చోటు దక్కుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టున్న నేత పితానికి మంత్రి పదవి ఇస్తారా? వాసంశెట్టిని కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

# జనసేన ఎమ్మెల్యే పై కుట్ర జరుగుతుందా?

**విజయనగరం, నవంబర్ 6, పెన్ పవర్:** జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూటమి పార్టీలోని నేతలకు అస్సలు పడటం లేదు. గత ఎన్నికల్లో అనూహ్యంగా విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి లోకం నాగ మాధవి జనసేన టిక్కెట్ తెచ్చుకున్నారు. కూటమి పార్టీల ఐక్యతతో మాధవి నెలిమర్ల నుంచి గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి లోకం మాధవికి, నియోజకవర్గంలోని టీడీపీ నేతలకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. టీడీపీ నేతలను కేర్ చేయకపోవడంతో పాటు తనకు కావాల్సిన వారికే పనులు కట్టబెట్టడం వంటివి మాధవిపై టీడీపీ నేతలకు ఆగ్రహం కలిగించాయి. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో లోకం మాధవికి వ్యతిరేకంగా కూటమిలోని మిత్రులే పోస్టులు పెడుతున్నారు.అధికారులకు కూడా ఎమ్మెల్యే మాధవి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. తాను తప్ప ఎవరేం చెప్పినా పనులు చేయవద్దంటూ అందరి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఎవరి సిఫార్సు లేఖలను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా హుకుం జారీ చేశారు. దీంతో ఈ విషయాన్ని టీడీపీకి చెందిన నాయకులు తమ పార్టీ నాయకత్వానికి, జిల్లా మంత్రికి కూడా తెలియజేసినా లోకం మాధవి డోన్ట్ కేర్ అంటుండటంతో ఏమీ చేయలేక నిస్సహాయతతో ఉండిపోయారంటున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల నాటికి లోకం మాధవిని పూర్తిగా సైడ్ చేసే పనిలోనే కూటమి పార్టీలోని నేతలు ఉన్నారన్నది మాధవి అనుచరులు చెబుతున్నారు. కానీ మాధవి మాత్రం తగ్గేదేలేదంటూ తన పని తాను చేసుకు వెళుతున్నారు. తాజాగా జరిగిన ఘటన వెనక కూడా కూటమి నేతల ప్రమేయం ఉందని మాధవి అనుమానిస్తున్నారు. లోకం మాధవిపై మత్స్యకారులు తిరగబడ్డారు. తుపాను సమయంలో తమకు రేషన్ అందలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రేషన్ పంపిణీ చేయడానికి వెళ్లిన లోకం మాధవిని అడ్డుకున్నారు. పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అందరికీ ఓకేలా పరిహారం, రేషన్ అందించాలని, వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కూటమి నేతల మధ్య కీచులాటలు ఎక్కడకు దారితీస్తాయన్నది క్యాడర్ లో ఆందోళన కలిగిస్తుంది.

# కావలిలో రెండు గ్రూపులు

**నెల్లూరు నవంబర్ 6, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం మారలేదు. పార్టీ నేతలు కట్టుతప్పుతున్నా సరైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ ప్రభావం రాష్ట్రమంతటా కనపడుతుంది. కావలిలోనూ అక్కడి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ నేతలు ఏకమయ్యారు. కావలిలో టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి చెందడంతో ఈ వైషమ్యాలు ఎక్కువయ్యాయి. మాలేపాటి సుబ్బనాయుడు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా. అయితే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి, మాలేపాటి సుబ్బనాయుడుకు మధ్య పడటం లేదు. రెండు గ్రూపులున్నాయి. ఈ నేపథ్యంలో నాయుడు మరణంతో ఆయన వర్గీయులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సభలను ఏర్పాటు చేసి నేరుగా ఆయనపై విమర్శలు చేశారు. మాలేపాటి సుబ్బనాయుడు అంత్యక్రియలకు కూడా కావ్య కృష్ణారెడ్డి హాజరు కాలేదు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే గ్రూపు తగాదాలు ఎక్కువయ్యాయి. మంత్రి నారాయణ కూడా రెండు వర్గాలకు సర్దిచెప్పలేకపోతున్నారు. ఎవరినీ వెనకేసుకు రాకుండా ఎవరివైపు నిలబడకుండా నారాయణ నియోజజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కావలిలో రెండు గ్రూపులకు చెక్ పెట్టాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వివాదానికి చెక్ పెట్టాలంటే స్వయంగా చంద్రబాబు కానీ, లోకేశ్ కాని రంగంలోకి దిగాల్సి ఉంటుంది. కానీ ఇద్దరికీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించే తీరిక లేదు. ఈ నెలలో విశాఖలో జరగనున్న పార్ట్ నర్ షిప్ సమ్మిట్ పైనే ఇద్దరూ ప్రధానంగా దృష్టిపెట్టారు. ఇటీవల నెల్లూరు అర్బన్ డెవెలెప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా మాఫియా డాన్ అంటూ జిల్లా నేతపై చేసిన ఆరోపణలను సీరియస్ గా తీసుకున్న అధినాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి అప్పగించింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గొట్టిపాటి ప్రసాద్, ప్రభాకర్ చౌదరి మధ్య కూడా ఇంకా ఉప్పు, నిప్పులానే ఉంది. ఇక తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ల మధ్య రగడ కూడా చంద్రబాబు పట్టించుకోలేదు. తాను విదేశాల నుంచి వచ్చి ఇద్దరితో మాట్లాడతానని చెప్పిన చంద్రబాబు ఆ పంచాయతీని క్రమశిక్షణ సంఘానికి అప్పగించి వెళ్లారు. రేపు ఇరువురు నేతలు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరవుతారు. అయితే గతంలోనూ కొలికపూడి శ్రీనివాసరావు అనేక సార్లు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరయ్యారని, ఏం జరిగిందని టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు పార్టీ నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టకపోవడంతో అది అన్ని నియోజకవర్గాలకు అంటుకునేలా ఉందన్న ఆందోళన తెలుగు తమ్ముళ్లలో కనిపిస్తుంది.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...



**విజయవాడ, నవంబర్ 6, పెన్ పవర్:** ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొదించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి%-% తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (%ఎతీఱ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ%)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

### 2028 నాటికి చట్టబద్ధత

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# సుందర్, అక్షర్ స్పిన్ మ్యాజిక్.. నాలుగో టీ20లో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా సూపర్ విక్టరీ కొట్టింది. ప్రత్యర్థి ముందు భారీ స్కోర్ ఉంచకపోయినా బౌలింగ్ లో అదరగొట్టి కంగారులను చిత్తు చేసింది. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై 48 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్ లో 2-1 ఆధిక్యంలోకి వెళ్లారు. మొదట బ్యాటింగ్ లో పర్వాలేదనిపించిన టీమిండియా.. ఆ తర్వాత బౌలింగ్ లో అత్యద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఒక మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచెల్ మార్ష్, షార్ట్ సూపర్ స్టార్ట్ ఇచ్చారు. తొలి వికెట్ కు 37 పరుగులు జోడించి పర్వాలేదనిపించారు. షార్ట్ మెరుపులతో ఆస్ట్రేలియా పవర్ ప్లే లో 48 పరుగులు చేసింది. ఉన్నంత సేపు మెరుపులు మెరిపించి షార్ట్ 25 పరుగులు చేసి ఔటయ్యాడు. పవర్ ప్లే తర్వాత ఆస్ట్రేలియా క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోతూ వస్తుంది. మార్ష్ (30), ఇంగ్లిష్ (12) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. ఆదుకుంటాడనుకున్న టిమ్ డేవిడ్ 14 పరుగులే చేసి ఔటవ్వడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. మార్కస్ స్టోయినిస్ ను సుందర్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేయడం.. గ్లెన్ మ్యాక్స్ వెల్ ను వరుణ్ చక్రవర్తి బౌల్డ్ చేయడంతో మ్యాచ్ ఇండియా వైపు మళ్లింది. 103 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆసీస్ ఛేజింగ్ లో ముందుకు సాగలేకపోయింది. టైలాండర్స్ జేవియర్ బార్ట్‌లెట్, బెన్ ద్వార్షుయిస్, ఆడమ్ జంపా సింగిల్ డిజిట్ కే పరిమితం కావడంతో ఆస్ట్రేలియా 119 పరుగులకే ఆలౌటైంది. ఇండియా బౌలర్లలో వాషింగ్ టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టారు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా లకు తలో వికెట్ లభించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్, మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు ఓపెనర్లు శుభమాన్ గిల్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పవర్ ప్లే లో పరుగుల వేగం తగ్గింది. దీంతో తొలి 6 ఓవర్లలో 49 పరుగులు రాబట్టి పర్వాలేదనిపంచింది. తొలి వికెట్ కు 55 పరుగులు జోడించిన తర్వాత అభిషేక్ శర్మ (28) భారీ షాట్ కు ప్రయత్నించి జంపా బౌలింగ్ లో ఔటయ్యాడు. ఈ దశలో గిల్ కు జత కలిసిన శివమ్ దూబే టీమిండియా ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు 32 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టు భారీ స్కోర్ కు బాటలు వేశారు. దూబే ఔటైనా సూర్య, గిల్ కలిసి పర్వాలేదనిపించారు. భారీ స్కోర్ ఖాయమనుకుంటే ఒక్కసారి కుదేలయ్యారు. హాఫ్ సెంచరీకి సమీపంలో ఉన్న గిల్ ను ఎల్లిస్ క్లీన్ బౌల్డ్ చేస్తే.. వెంటనే సూర్యను బార్ట్ లెట్ పెవిలియన్ కు చేర్చాడు. మూడో టీ20లో సత్తా చాటిన జితేష్ శర్మను జంపా కేవలం 3 పరుగులకే ఔట్ చేశాడు. తిలక్ వర్మ కూడా సింగిల్ డిజిట్ కే ఔట్ కావడంతో ఇండియా 136 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చివర్లో అక్షర్ పటేల్ (21) కొన్ని మెరుపులు మెరిపించి జట్టు స్కోర్ ను 160 పరుగుల మార్క్ కు చేర్చారు.

# దూబే పవర్‌కు కనిపించని బంతి.. కొడితే స్టేడియం బయట పడింది



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్ రౌండర్ శివమ్ దూబే పవర్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున భారీ సిక్సర్లతో విరుచుకుపడే దూబే.. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో ఒక బిగ్ సిక్సర్ కొట్టి ఆశ్చర్యానికి గురి చేశాడు. జంపా వేసిన ఇన్నింగ్స్ 10 ఓవర్ రెండో బంతిని దూబే భారీ సిక్సర్ కొట్టాడు. ఈ లెగ్ స్పిన్నర్ వేసిన ఫ్లయిటేడ్ డెలివరీని దూబే స్ట్రెయిట్ గా కొట్టడంతో బంతి ఏకంగా స్టేడియం ధాటి బయట పడింది. 117 మీటర్లు వెళ్లిన ఈ సిక్సర్ కు స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు షాకింగ్ కు గురయ్యారు. బంతి స్టేడియం ధాటి వెళ్లడంతో కొత్త బంతితో మ్యాచ్ ను కొనసాగించారు. ఈ మ్యాచ్ లో దూబే మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. 18 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్ తో 22 పరుగులు చేసి ఔటయ్యాడు. మ్యాచ్ విషయానికి వస్తే ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టీ20లో టీమిండియా బ్యాటింగ్ లో పర్వాలేదనిపించింది. మొదట బ్యాటింగ్ చేసి ఒక మాదిరి స్కోర్ కే పరిమితమయ్యారు. గురువారం (నవంబర్ 6) క్వీన్స్‌ల్యాండ్ లో కర్రారా ఓవల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఓపెనర్ శుభమాన్ గిల్ 46 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ శర్మ (28), సూర్య కుమార్ యాదవ్ (20) కొన్ని మెరుపులు మెరిపించారు. చివర్లో అక్షర్ పటేల్ 22 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎల్లిస్, జంపా తలో మూడు వికెట్లు తీసుకున్నారు. బార్ట్ లెట్,మార్కస్ స్టోయినిస్ లకు తలో ఒక వికెట్ దక్కింది.

# ప్రపంచకప్ విజేతలకు టాటా కానుక.. ఒక్కొక్కరికీ సరికొత్త సియెర్రా కారు



- ప్రపంచకప్ గెలిచిన భారత మహిళా క్రికెట్ జట్టుకు అరుదైన గౌరవం
- జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రా కారు బహుమతి
- త్వరలో విడుదల కానున్న కారు మొదటి బ్యాచ్‌ను క్రీడాకారిణులకు కేటాయింపు
- మహిళా జట్టును అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మీరు దేశ యువతకు ఆదర్శమంటూ రాష్ట్రపతి ప్రశంస

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలతో పాటు కానుకల వర్షం కురుస్తోంది. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ జట్టులోని ప్రతి క్రీడాకారిణికి తమ సరికొత్త 'టాటా సియెర్రా' ఎస్‌యూవీని బహుమతిగా అందిస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో మార్కెట్లోకి రానున్న ఈ వాహనం మొదటి బ్యాచ్‌ను పూర్తిగా మహిళా జట్టుకే కేటాయించడం విశేషం. ఈ సందర్భంగా టాటా మోటార్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. "లెజెండ్స్ మీట్స్ లెజెండ్స్. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన ప్రపంచకప్ విజయాన్ని పురస్కరించుకుని, జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రాను బహుమతిగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. క్రీడాకారిణులందరికీ టాప్-ఎండ్ మోడల్ కార్లను అందించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రపంచకప్ విజేతలు**

మరోవైపు ప్రపంచకప్ విజేతలు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రీడాకారులందరి సంతకాలతో కూడిన జెర్సీని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ప్రపంచకప్ ట్రోఫీని కూడా రాష్ట్రపతికి చూపించారు. భారత జట్టును అభినందించిన ద్రౌపది ముర్ము, వారు చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని యువతరానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. "ఈ జట్టు యావత్ భారతదేశానికి ప్రతిబింబం. విభిన్న ప్రాంతాలు, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చినా వారంతా ఒక్కటే 'టీమ్ ఇండియా' అని రాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేసింది. కాగా, ఈ జట్టు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసిన విషయం తెలిసిందే. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, భారత మహిళల జట్టు తమ మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!







చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు. కేటుగాడు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాందిని కలర్ ఫోటో సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత సమ్మతమే, గామి వంటి చిత్రాలలో నటించిన ఈమె విశాఖపట్నంలో పుట్టి బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ ఆరంభించిన ఈమె.. షార్ట్ ఫిలిమ్స్ క్వీన్ అనే బిరుదును కూడా దక్కించుకుంది. 1991 అక్టోబర్ 23న జన్మించిన చాందిని షార్ట్ ఫిలిమ్స్ ద్వారానే తన నటనను ప్రూవ్ చేసుకొని ఇప్పుడు హీరోయిన్ గా చలామణి అవుతుంది. ఇక త్వరలో రాబోతున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com